ABINAND GRAND
HOTELS & RESORTS
Plot No.11, Shiva Ganga Colony,
Opp. Big Bazaar, L.B. Nagar,
Hyderabad - 500 068.
Ph:040-24039994, 24039995, 24039996
www.abinandgrand.com

# నేటికేసరి

NETI KESARI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Click Here
E- Paper

శనివారం 30 - 08 - 2025 హైదరాబాద్ సంపుటి: 16 సంచిక: 210 పేజీలు : 12 వెల : 2/-



# ఖమ్మం అతలాకుతలం

## రహదారులు జలమయం.. పొంగిన చెరువులు, కుంటలు.. స్తంభించిన ప్రజాజీవనం

**ఖమ్మం - నేటి కేసరి ప్రతినిధి**

రెండు రోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వర్షం దంచి కొట్టింది. ఫలితంగా ప్రజాజీవనం స్తంభించింది. చెరువులు, వాగులు పొంగి పొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సత్తుపల్లి లో ఎన్నడూ కురవనంత 75 మిల్లి మీటర్ల వర్ష పాతం నమోదవ్వడంతో ఆప్రాంత ప్రజలు ఇండ్లలో నుంచి బయటకు రాలేక పోయారు. జలాశయాలన్ని నిండుకుండాల తలపిస్తున్నాయి.ఓపెన్ కాస్ట్ గనుల్లో మట్టిదిబ్బ పనులకు ఆటంకం.. ఇల్లందు, మణుగూరు, కొయ్యగూడెం, సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ గనుల్లో 2 లక్షల కాస్ట్ గనులో 5.25 లక్షల వేల క్యూబిక్ మీటర్ల మట్టిదిబ్బ పనులకు ఆటంకం ఏర్పడింది. ఖమ్మంను మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది. ఓపెన్ అనుకుని ప్రవహిస్తున్న మున్నేరు నది నిలకడగా ఉంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. రాత్రికి మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. చర్ల మండలం లోని తాలిపేరు ప్రాజెక్ట్ నిండి నీళ్లను కిందికి విడుదల చేస్తున్నారు. గురువారం ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లకు, కాలేజ్ లకు సెలవు ప్రకటించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం (%దీష్ట్రుుసతీుుసతీఱ ఖశీష్ట్రుస్త్రబుసవవఎ%)జిల్లాల కలెక్టర్లు అనుదీప్ దూరిశెట్టి, జితేష్ త్రిపాఠి, ఖమ్మం సిపి సునీల్ దత్, భద్రాద్రి ఎస్పీ రోహిత్రాజ్ వరద ప్రవహిత ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రమాదకరంగా పొంగుతున్న వాగులు, చెరువుల వద్ద పోలీస్ పహారా ను ఏర్పాటు చేశారు. తీవ్ర వర్ష ప్రభావం ఉన్నందున ప్రజలు ఎవ్వరూ ఇండ్లలో నుంచి బయటకు రావొద్దని వారు సూచించారు. జిల్లాలో 8.9 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు కాగా, సత్తుపల్లి మండలంలో 17.5, ఖమ్మం రూరల్ లో 12.6, చింతకాని లో 2లో

### వరద బాధితులను అన్ని విధాలుగా

# ఆదుకుంటాం



**సంగారెడ్డి - నేటి కేసరి ప్రతినిధి**

వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని అత్యధిక నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు 2లో

## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిజాం కాలేజీ విద్యార్థిని సుమన ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు అభ్యర్థన చేయగా.. ఆయన స్పందించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్యూ చెప్పారు కేటీఆర్.



# ఉగ్రరూపం దాల్చిన మూసీ..

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో.. కురుస్తున్న వర్షాలకు నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. ఉస్మాన్ సాగర్ 8 గేట్లు ఎత్తి 4100 క్యూసెక్కుల నీటిని, హిమాయత్ సాగర్ 3 గేట్లు ఎత్తి 2300 క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. నీటిని విడుదల చేయడంతో బాపుఘాట్, అత్తాపూర్, పురానాపూల్, చాదర్ఘాట్, మూసారంబాగ్ వద్ద వరద తీవ్రత పెరిగింది. దీంతో మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది.ంట జలాశయాల గేట్లు ఎత్తడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డుపై భారీగా వరద నీరు చేరింది. దీంతో రోడ్డును అధికారులు మూసివేశారు. జియాగూడ పురానా పూల్ మార్గంలో రాకపోకలు నిలిచిపో యాయి. ఈ క్రమంలో పురానాపూల్ నుంచి 2లో

### ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా అసెంబ్లీ

# సమావేశాలకు హాజరవుతా..



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

అసెంబ్లీ సమావేశాలకు తాను హాజరవుతానని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా తనకు ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ ఉందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో 2లో



# ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో బిగ్ రిలీఫ్

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై ఆమె చేసిన అపీల్‌ను సుప్రీంకోర్టు విచారించి, హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. అంతేకాకుండా, ఈ కేసులో సంబంధిత ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే, ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మీ పేరు ప్రస్తావనకు రావడం గతంలో పెద్ద సంచలనం సృష్టించింది. ఈ కేసు సీబీఐ దర్యాప్తులోకి వెళ్లిన తర్వాత అనేక రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల పేర్లు వెలుగులోకి వచ్చాయి. ఆ జాబితాలో శ్రీలక్ష్మీ (%×ూూ ాతీఱశ్రీుుఎంష్ట్రఎఱ%) పేరును కూడా చేర్చారు. అయితే శ్రీలక్ష్మీ తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, తాను ఏ అక్రమాల్లోనూ పాలుపంచుకోలేదని వాదించారు.శ్రీలక్ష్మీ పేరును తొలగించడం కుదరదని.. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పుపై శ్రీలక్ష్మీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ కోటీశ్వర్‌సింగ్ ధర్మాసనం తెలంగాణ హైకోర్టు 2లో

### వరద పరిస్థితులపై

# నిరంతర సమీక్ష




**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వరద పరిస్థితులు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, హౌసింగ్, సమా చార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి ఆదిలాబాద్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొద్ది సమయంలోనే ముఖ్యంగా మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కనీవినీ ఎరుగని రీతిలో 2లో




# భారీ వర్షాలపై కేంద్రం ఆరా

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో దిక్కూమొక్కూ లేని పరిస్థితి కనిపిస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలతో ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా 2లో

# వాహనదారులకు కీలక సూచన



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3.00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని చెప్పారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడి గూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు. అలాగే అప్పర్ ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాల్లో అవసరాన్ని బట్టి ఆంక్షలు 2లో

## భారీ వర్షాలపై కేంద్రం ఆరా : ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

మొదటిపేజి తరువాయి

కాలువలు పొంగిపోతున్నాయి, వాగులు నిండిపోతున్నాయి, చెరువులు పూర్తి స్థాయికి చేరుకున్నాయి. మరొకవైపు అనేక నగరాల్లో మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉండటం వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

పార్టీ రాష్ట్ర మంత్రులతో రాజ్నాథ్ సింగ్ చర్చలు.. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు (%ఞఎఎష్ఞఅఎతీఞ ఞశీ%) కార్యకర్తలను, ప్రజా ప్రతి నిధులను అప్రమత్తం చేశారు. సహాయక చర్యల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఎప్పటికప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ రాష్ట్ర మంత్రులతో, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడితో చర్చలు జరిపారు. బిజెపి కార్యకర్తల యంత్రాంగాన్ని కూడా అప్రమత్తం చేసి సహాయక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కాంగ్రెస్ అధిష్టానం హైదరాబాద్ ఢిల్లీ మధ్య ముఖ్యమంత్రిని ఫుట్బాల్లా తిప్పుతుం దన్నారు. ఇది కొత్త విషయం కాదు. గతంలో ఆంధ్రప్రదేశ్, ఇప్పుడు తెలంగాణ (%ఙవశ్రీఞఅస్త్రఞఉఞ%) రెండింటి లోనూ ముఖ్యమంత్రులను ఫుట్బాల్లా ఆడుకోవడం తరచుగా చూసిన సంగతే. ప్రస్తుతం ఈ ముఖ్యమంత్రి కూడా అదే పరిస్థితికిలోనై హైదరాబాద్ ఢిల్లీకి చక్కర్లు కొడుతూ, రాజకీ యంగా నలిగిపోతున్నారు. ఇది కాంగ్రెస్లోని అంతర్గత విభజనకు, రేవంత్ రెడ్డి పరిస్థితికి నిదర్శనం. కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని బీహార్ ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని, తెలంగాణ నుంచి బీహార్ ట్యాక్స్ వసూలు చేయాలని చూస్తుందన్నారు. ఆయనను ఒక పావు తిప్పుతూ వ్యవహరిస్తున్నారు. ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు ఎదురవుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు మాత్రం ఓటు చోరీ గురించి కొత్తగా మాట్లాడుతున్నారు. కానీ అసలు ఓటు చోరీ ఎవరు చేస్తున్నారో ప్రజలకు బాగా తెలుసు. కొత్తగా పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్ ఎప్పుడూ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేని నాయకుడు. ఒకసారి కూడా ధైర్యంగా పోటీ చేయని ఆయనను కేవలం అధిష్టానం నిర్ణయంతో పదవిలోకి తీసుకురావడం జరిగిందన్నారు.

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో బిగ్ రిలీఫ్

మొదటిపేజి తరువాయి

ఆదేశాలపై స్టే ఇస్తూ ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది.ఆమె దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్ను..ఐఏఎస్ వై శ్రీలక్ష్మి ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టును ఆశ్రయించారు. 2022 అక్టోబరులో ఆమె దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్ను సీబీఐ కోర్టు కొట్టేసింది. ఆమె వెంటనే ఈ తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు.. రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ను అనుమతించిన తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిని ఓబుళాపురం కేసు నుంచి తప్పిస్తూ తీర్పు ఇచ్చింది. ఆ వెంటనే సీబీఐ తెలంగాణ హైకోర్టు (%జదీ× ఙవశ్రీఞఅస్త్రఞఉఞ ఎఅస్త్రష్ట్ర జశీబతీ%) తీర్పుపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సీబీఐ వాదనలు వినకుండా ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఇరుపక్షాల వాదనల్ని సుప్రీం కోర్టు పరిగణలోకి తీసుకుని.. ఈ పిటిషన్పై వాదనలు వినాలని హైకోర్టుకు తెలిపింది. మూడు నెలల్లో తేల్చాలని సూచించింది.. అయితే ఈ కేసులో శ్రీలక్ష్మి పేరును తొలగించడం కుదరదని తేల్చింది. మళ్లీ శ్రీలక్ష్మి సుప్రీంకోర్టుకు వెళ్లి తెలంగాణ హైకోర్టు తీర్పుపై తాజాగా స్టే తెచ్చుకున్నారు.ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసు.. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి ఊరట లభించింది. తెలంగాణ హైకోర్టు ఆయనకు, ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్కు బెయిల్ మంజూరు చేసింది. నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో వీరికి విధించిన 7 ఏళ్ల జైలు శిక్షను హైకోర్టు కొట్టివేసింది. అయితే, దేశం విడిచి వెళ్లకూడదని, రూ.10 లక్షల పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. దాదాపు 15 ఏళ్లుగా నడుస్తున్న ఓబుళాపురం మైనింగ్ కేసులో విచారణ జరగ్గా.. నాంపల్లి కోర్టు తీర్పు వెలువరించింది. బి.వి.శ్రీనివాస రెడ్డి, గాలి జనార్దన్ రెడ్డి, వి.డి. రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్లకు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్కు అదనంగా నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది.

## వరద పరిస్థితులపై నిరంతర సమీక్ష

మొదటిపేజి తరువాయి

వర్షపాతం నమోదైందన్నారు. అయినా కూడా ప్రాణ నష్టం, ఆస్తినష్టం వీలైనంత మేరకు తగ్గించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బుధవారం మధ్యాహ్నం నుంచే పరిస్థితిని సమీక్షించామని వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్నవారికి డ్రోన్ల ద్వారా ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నర్మల గ్రామం వద్ద బుధవారం మానేరు వాగు వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని హెలికాప్టర్ ద్వారా తరలించామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వారం రోజుల క్రితమే కోటి రూపాయిల చొప్పున నిధులు విడుదల చేశామని, ప్రస్తుతం అతి భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న జిల్లాలకు అదనంగా ఎన్ని నిధులైనా మంజూరు చేస్తామని తెలిపారు. భారీ వర్షాలతో స్థంభించిన జాతీయ రహదారితోపాటు పంచాయితీరాజ్, ఆర్అండ్ బి రోడ్లను క్లియర్ చేశామని, దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన తాత్కాలికంగా పునరుద్ధరి స్తున్నామని తెలిపారు.పలు మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలకు రహదారి సౌకర్యాలు దెబ్బతిన్నాయని వీటిని వెంటనే పునరుద్ధరించేలా ఆదేశించామన్నారు. జిల్లాల్లో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం చిత్తశుద్ధితో 24గంటలు పనిచేస్తున్నాయని తెలిపారు. గురువారం విపత్తుల నిర్వహణా శాఖ అధికారులతో మంత్రి సమీక్షించడంతో పాటు మెదక్ కామారెడ్డి సిరిసిల్ల నిర్మల్ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ మాట్లాడారు.

## వాహనదారులకు కీలక సూచన

మొదటిపేజి తరువాయి

అమలు చేస్తామన్నారు. లిబర్టీ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, పంజాగుట్ట వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు కీలక సూచన చేశారు. అలాగే కవాడిగూడ, బేగంపేట్, మినిస్టర్ రోడ్, తెలుగు తల్లిఫ్లై ఓవర్ మీదుగా ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు. ఆగస్టు 27వ తేదీన వినాయక చవితి పండగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ పండగ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని ఊరు వాడ భారీగా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇవి సెప్టెంబర్ 5వ తేదీతో ముగియనున్నాయి.

## వర్షాలతో నిడిల్ ఫిష్ లభ్యం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, నేటికేస**



రి మండల పరిధిలోని ప్యాటగడ్డ చెరువు అలుగులో నిడిల్ ఫిష్ కనిపించింది. బిజెపి నాయకులు బాబు తెలిపారు. మంచినీటి గార్ఫిష్ గా పిలిచే దీనిని శాస్త్రీయంగా జెనెంటోడాన్ కాన్సిలా పిలుస్తారు. సాధారణ ంగా ఇండియన్ నీడిల్ ఫిష్, గంగాటిక్ గార్ఫిష్ అని పిలుస్తారు. పొడవైన సన్నని శరీరం పదునైన దంతాలతో నిండిన ముక్కు కలిగి ఉండి ఇతర చేపలను తింటుంది. దక్షిణ, ఆగ్నేయాసియా అంతటా మంచినీరు, ఉప్పునీటి వాతావరణాలలో కనిపిస్తుంది.

.

# సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

## :జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29:**

సీఎం సహాయనిది నిరుపేదల పాలిట వరం అని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల అర్బన్ మండలం,జగిత్యాల పట్టణానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 82 వేల 200 రూపాయల విలువగల చెక్కులను ,89 మందికి కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 89 లక్షల రూపాయల విలువగల చెక్కులను, జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 52 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల,43 మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 43 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యం ఉపాధికి పెద్ద పీత వేస్తుంది అన్నారు.దేశంలోనే అభివృద్ధి,సంక్షేమ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి అని సూచించారు.బీసీ రిజర్వేషన్,కుల గణన,ఏక కాలం లో రుణ మాఫీ చేయటం ఒక గొప్ప కార్యక్రమం అని తెలిపారు.రాష్ట్రం లోనే అత్యధిక ఇ జి ఎస్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయి అన్నారురాష్ట్రంలో అత్యధికంగా 14 పల్లె దవాఖాన లు జగిత్యాల కు మంజూరు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి పనిచేసి జగిత్యాల్ అభివృద్ధి చేస్తా అని హామీ ఇచ్చారు.140 కోట్ల తో పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు అయ్యాయి అన్నారు.5 కోట్ల తో మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధి,5 కోట్ల నిధులతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం చేపట్టాం తెలిపారు.టి ఆర్ నగర్ లో 5కోట్ల తో ఏటీసీ కేంద్రం నిర్మాణం,అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయి.మహిళల వృత్తి నైపుణ్యానికి రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్ ట్రైనింగ్ సెంటర్ కూడా మంజూరు అయింది అన్నారు. రాజకీయాలకు అతీతంగా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న అన్నారు. చలిగల్ వాలంతరి క్షేత్రం దగ్గర 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ 20 కోట్ల తో 50 పడకల క్రిటికల్ కేర్ హాస్పిటల్ పూర్తి అయింది త్వరలో ప్రారంభం కానుందని అన్నారు.203 కోట్ల తో జగిత్యాల కు ఆసుపత్రి మంజూరు అయిందన్నారు. చలిగల్ వద్ద 10 ఎకరాల్లో మినీ స్టేడియం మంజూరు కు కృషి చేస్తా తెలిపారు జగిత్యాలకు రాష్ట్రంలోనే అత్యధిక నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి,మంత్రులకు జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మధుసూదన్, ఎమ్మార్వో రామ్మోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ జడ్పీటీసీ లు ఎల్లారెడ్డి,పెండెం రాములు,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు కొలుగురి దామోదర్ రావు, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,సురేందర్ రావు, బాల ముకుందం,బాలే శంకర్,నక్కల రవీందర్ రెడ్డి,రౌతు గంగాధర్ ,గడ్డం నారాయణ రెడ్డి,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు,యూత్ నాయకులు, మహిళలు, రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో దంచి కొట్టిన వర్షం

మొదటిపేజి తరువాయి

12.4, కొనిజర్ల లో 12 సెంటిమీటర్ల వర్షం కురిసింది.సత్తుపల్లి లో రాకపోకలు నిలిపివేత..

ంతకల్లు రైల్వే : కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (%జదీ×%) తెలుగు రాష్ట్రాలతో ప్రమేయం ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకుని విజయవాడలోని సిబిఐ కోర్టులో హాజరు పరిచింది. విశాఖపట్నం సిబిఐ ఏసిబికి విశ్వసనీయ వర్గాల ద్వారా అందించిన సమాచారం మేరకు సిబిఐ ప్రత్యేక బృందం విజయవాడ డివిజనల్ ఆసుపత్రిలో ఆఫీస్ సూపరింటెండెంట్గా పనిచేస్తున్న హస్మత్ అలీ, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్లో సీనియర్ పాసింజర్ ట్రైన్ మేనేజర్ (%+ఞతీఽ%) గా పనిచేస్తున్న శివనాగ ప్రసాద్లతో పాటు మరో ప్రైవేటు వ్యక్తిని అదుపులోకి తీసుకుంది. తనను మెడికల్ డీ-క్యాటగిరైజ్డ్ చేసేందుకు లక్ష రూపాయలు, ముందుగా కుదుర్చుకున్న ఒప్పందంప్రకారం ముందుగా రూ.90వేలు నగదు, మరో రూ.10వేలను ఫోన్పే ద్వారా పంపాడు. ఈ సమయంలో నింధితులతోపాటు ఇద్దరుకూడా ఆర్థోడాక్టర్ శ్రీనివాస సత్యనారాయణతో సికింద్రాబాద్లోని రైల్వే సెంట్రల్ ఆసుపత్రి రూం. నెం.7లో విచారించారు. మెడికల్ డీ-క్యాటగిరైజేషన్ నిమిత్తం ఇద్దరు కూడా డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణపై తీవ్ర ఒత్తిడి తెచ్చినట్లు అభిజు వర్గాల సమాచారం. ఈ వ్యవహారానికి హస్మత్అ బావమరిది షేక్ రసూల్ (ప్రైవేటు వ్యక్తి) ఇతను రైల్వేడాక్టర్లకు, రైల్వే ఉద్యోగులకు మధ్య సిక్నెస్, అన్ఫిట్, డీ-క్యాటగిరైజేషన్ వంటి లావాదేవీల వ్యాపాకాలకు మద్యవర్తిగా వ్యవ హరిస్తున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి.

## ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా అసెంబ్లీ సమావేశాలకు హజరవుతా..

మొదటిపేజి తరువాయి

ఏం మాట్లాడాలన్న పార్టీ అగ్రనాయకత్వం నుండి ఆదేశాలు రావాల్సి ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయం వరకు సభలో మాట్లాడే అవకాశాన్ని పార్టీ ఇచ్చేది కాదని పేర్కొన్నారు. కానీ సభలో తనకు మాట్లాడే అవకాశం ఇస్తే వివిధ అంశాలు లేవనెత్తుతానన్నారు. తనలాగే బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. దీనికి తాజా ఉదాహరణ చేవెళ్ల ఎంపీ వ్యవహారమేనని తెలిపారు. వారిలాగే చాలా మంది పదవులు పోతాయని పార్టీలో జరుగుతున్న ఇబ్బందులపై నోరు విప్పడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. వాటిని కొంతమంది సర్వనాశనం చేశారంటూ బీజేపీలోని పలువురు నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అయితే ఇప్పటి వరకు ఢిల్లీలోని బీజేపీ నేతల నుంచి తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఒక వేళ వస్తే ఇక్కడ నెలకున్న ఇబ్బందులను వారికి వివరించిన తర్వాతే మళ్లీ ఆ పార్టీలోకి వెళ్తానని స్పష్టం చేశారు. లేకుంటే చచ్చినా.. మళ్లీ ఆ పార్టీలోకి వెళ్లనని ఆయన కరాకండిగా చెప్పారు. ఇక పార్టీలోని పలువురు ఎంపీలు.. తమ పార్లమెంట్లో ఒక్క ఎమ్మెల్యేను సైతం గెలిపించు లేక పోయారని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు, బీసీ బిల్లులపై అసెంబ్లీ సమావేశాలు అనేది కేవలం ప్రజల నుంచి దృష్టి మరల్చడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుండి ముస్లింలను తీసేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని దమ్ముంటే సీబీఐకి అప్పచాలంటూ రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్ విసిరారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారు.ఇక బీజేపీకి రాజా సింగ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఆయన నామినేషన్ దాఖలు చేసే సమయంలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీకి ఆయన రాజీనామా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీలోని పలువురు నేతలపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అవి కూడా ఆయన పరోక్షంగా చేశారు. అయితే ఆయన రాజీనామా లేఖను పార్టీ అగ్రనాయకత్వం వెంటనే ఆమోదించిన విషయం విదితమే.

## వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

మొదటిపేజి తరువాయి

సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒడిశాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు. 40 యేళ్లలో మెదక్ జిల్లాలో ఇంత మేరకు అత్యధిక భారీ వర్షపాతం చూడలేదన్నారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధి తులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరద నీరుచేరి బిల్డింగ్పైకి చేరుకున్న ప్రజలను హెలికాప్టర్ ద్వారా తరలించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యుడు మైనపల్లి రోహిత్రావు విజప్తి చేసినప్పటికీ వాతావరణ ప్రతికూల ప్రభావంతో హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. వారిని విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు నిమగ్నమై పునరావస కేంద్రాలకు తరలిం చామన్నారు.అనంతరం ఇరిగేషన్ వ్యవసాయ శాఖ, పంచా యతీరాజ్, ఆర్ అండ్బి శాఖలవారీగా వరద నష్టాన్ని తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు. మెదక్ జిల్లా భారీ వర్షాలు వరద ఉధృతిపై హవేలి ఘనపూర్ మండలం జలదిగ్బంధంలో చిక్కుకుందని అత్యధికంగా 300 మిల్లీమీటర్లు మీటర్స్ (300 వర్షపాతం నమోదయిందని తెలిపారు. రామాయం పేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్లాన్ ధ్వంసం కాగా వెంటనే పునరుద్దరించామన్నారు.

## అఖిల్ రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిఖితకి ఆర్థిక సాయం"

**రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు పోతారెడ్డిపేట్ విద్యార్థిని ఎంపిక" అనే వార్త కొద్ది రోజుల క్రితం నేటి కేసరిలో ప్రచురితం.**



**:నేటి కేసరి అక్బర్ పేట భూంపల్లి 2025 ఆగష్టు 29.**

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామానికి చెందిన నిఖిత ఈనెల మహబూబ్ నగర్ లో 30 మరియు 31 తేదీన జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ కు ఎంపిక అయింది.నేటి కేసరి ప్రచురితమైన వార్త ద్వారా తెలుసుకుని అఖిల్ రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు కూకట్పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ ఆదేశాల మేరకు నిఖితకి రెండు వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ప్రజలకు సేవ అందించడంలో అఖిల్ రాజ్ ఫౌండేషన్ పేదలకు అండగా ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దుబ్బయ్య, పాండు, బండారి స్వామి, ప్రశాంత్,చెక్క స్వామి, భాను, రాములు, రెడ్డి చంద్రం,నిశాంత్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్**



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29 :**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా ధర్మపురిలో సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ అకస్మికంగ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు . ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని. రోగి లక్షణాలు రికార్డు చేయాలి ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని , సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎంపీడీ , జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆర్ ఎం ఓ డాక్టర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు సాధ్యమే

**- తల్లితండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యనభ్యసించాలి.**
**-డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఓరియంటేషన్ కార్యక్రమంలో**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**నేటి కేసరి పాల్వంచ ఆగస్టు 29.**





తల్లిదండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యార్థులు చదువును అభ్యసించి, ఉన్నత స్థాయికి చేరాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఇంజనీరింగ్ మరియు బివిస్సి మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ వి రామచంద్ర, జియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ఇంటి నుండి దూరంగా పంపే సమయంలో అనేక అపోహలు కలిగి ఉంటారని, ఎలాంటి అపోహలు ఉంచకుండా విద్యార్థులను స్వేచ్ఛనిచ్చి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు మంచి పేరు సంపాదించగలరని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ డే ను అందరం ఘనంగా నిర్వహిస్తామని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తామన్నారు. కానీ ఆయన ఏ కళాశాల నుండి విద్యనభ్యసించారు, వారి యొక్క గురువులు గురించి ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు. 1861 లో కర్ణాటకలో జన్మించి ఇంజనీరింగ్ లో ప్రతిభ కనబరిచి దేశానికై గర్వకారణ మైన అనేక ప్రాజెక్టులను రూపొందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక సదుపాయాలు లేనప్పటికీ ఆయన కృషి, నిబద్ధతే నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తాను విద్యనభ్యసించేటప్పుడు ఎటువంటి సదుపాయాలు లేవని కిలోమీటర్ల దూరం నడిచి విద్యనభ్యసించే వాళ్ళమని కానీ మంచి ఉపాధ్యాయులు, ల్యాబ్ సౌకర్యాలు ఉండటం వల్ల నైపుణ్యం సాధించి ఈ స్థాయికి చేరుకోగలిగామని ఆయన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నైపుణ్యాన్ని సాధించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆయన తాను విద్యార్థి దశలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూనివర్సిటీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వసతి గృహాలు, ల్యాబ్లు ఆడిటోరియం మరియు క్రీడా మైదానం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ మన జిల్లాలో స్థాపించడానికి గల కారణం జిల్లాలో కోల్ మైన్స్, హెవీ వాటర్ ప్లాంట్, వేడి నీటి గుంతలు వంటి జియోలాజికల్ వైవిధ్యం ఉండటం వలన ఈ యూనివర్సిటీ ఇక్కడ స్థాపించడం జరిగిందని దీని ద్వారా విద్యార్థులు జియాలజీలో ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ద్వారా నైపుణ్యం సాధించవచ్చు అని తెలిపారు. విద్యను అభ్యసించిన అనంతరం దేశ విదేశాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాము, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య మండల సమాఖ్య... అధ్వర్యంలో "స్నేహ" కార్యక్రమం...

**-హాజరైన ఖానాపురం ఎస్ హెచ్ ఓ సి హెచ్ రఘుపతి**
**-ఖానాపురం మండలం సమైక్య అధ్యక్షురాలు తూడి ప్రభావతి**



**ఖానాపురం, నేటి కేసరి, ఆగస్టు 29**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల పరిధిలో సీఈఓ ఆదేశాల మేరకు మండల సమాఖ్య అధ్యక్షురాలు తుడి ప్రబావతి ఆధ్వర్యంలో స్నేహ ప్రోగ్రాం కింద అవగాహన సమావేశం నిర్వహించారు. ఏపీఎం రమాదేవి మాట్లాడుతూ ... స్నేహ ప్రోగ్రాం ద్వారా గ్రామా స్తాయిలో 15 సం,, రాలు నుండి 18సం ,, బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు చేయాలనీ చెప్పడం జరిగింది. దాని ద్వార గ్రామస్థాయిలో మంచి మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం, విద్య, బాల్యవివాహాల నివారణ వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఖానాపురం ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ... మేము కూడా విలేజ్ లెవెల్ కన్వర్జేన్సీ మీటింగ్ లో మా వాళ్ళు పాల్గొనని తగిన సూచనలు తెలియజేయడం జరుగుతుంది. మరియు సంఘంలో ఏమైనా సమస్యలు ఉంటె మా దృష్టికి తీసుకొని వస్తే మేము కూడా మాకు తగినంత సహాయం చేస్తామని తెలియజేశారు. ఎంపీడీవో సునీల్ కుమార్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో బాలికల శ్రేయస్సు కోసం అందరూ కలసి కృషి చేయాలని, విలేజ్ లెవెల్ మీటింగ్ లో పంచాయితి కార్యదర్శులు పాల్గొంటారని తెలియజేసారు. ఈ సమావేశంలో మండల సమైక్య సిబ్బంది అకౌంటెంట్ బొమ్మగాని సంధ్యారాణి, ఆపరేటర్ ఏరుకొండ శ్రీను అటెండర్ స్వరూప, వివోఎ లు చూడి సునీత, హంసరానీ,ఏఎన్ఎం సునీత,అంగన్వాడీ టీచర్లు నాగమణి,సుజాత, ఆశ వర్కర్ సునీత, లేడి కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎంతమందిని సీఈవోలను చేశారు

**:బిజెపి జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29**

బీహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్న రాహుల్ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బిజెపి పార్టీనే కేంద్రంలో అధికారంలో ఉందని కలలు కంటున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ఎద్దేవాచేశారు. అందుకే దేశంలోని టాప్ 500 కంపెనీల్లో ఎంతమంది దళిత ఆదివాసీ,వెనుకబడిన తరగతులకు చెందినవారు సీఈవోలుగా ఉన్నారని ప్రశ్నించడం సిగ్గుచేటని అన్నారు. రాహుల్ గాంధీ ఓ రాజకీయ అజ్ఞాని అని ఈ దేశాన్ని 55 సంవత్సరాలు మీ ముత్తాత,నానమ్మ,నాన్న పరిపాలించారు అనే విషయాన్ని మరచిపోయావా చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని విమర్శించారు. 55 సంవత్సరాలు ఏకచత్రాధిపత్యంగా భారతదేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు ఆదివాసీలు వెనుకబడిన తరగతులకు చెందిన వారికి కనీస సౌకర్యాలు కల్పించలేని దుస్థితిలో ఉందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాకనే ఈ దేశంలోని 18 వేల ఆదివాసి గ్రామాలకు ప్రాథమిక సౌకర్యాలు అయిన రోడ్లు,తాగునీరు, రవాణా,విద్యుత్తు లాంటి సౌకర్యాలు ఏర్పరచిన ఘనత మోడీ దేనని అన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకము ద్వారా ప్రతి ఐదు వందలు జనాభా కలిగిన దళితవాడలకు ఆదివాసి తండాలకు మట్టి రోడ్డు నిర్మాణం ప్రతి 1000 మంది జనాభా కలిగిన దళిత కాలనీలకు ఆదివాసి తండాలకు తారు రోడ్డు వేయించారని గుర్తు చేశారు.

అంతేకాకుండా రాజ్యాంగబద్ధమైన దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిలో ఓ దళిత జాతికి చెందిన రామ్నాథ్ కోవింద్ ని ఒక ఆదివాసికి చెందిన ద్రౌపది ముర్ము ని రాష్ట్రపతులుగా చేసిన ఘనత కూడా బిజెపి ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని పారద్రోలలేదు కానీ గరీబులైన దళితులను,ఆదివాసీలను ఊరు బయటకు పారద్రోలిందని అన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షుడు వరద రాము బిజెవైయం అధ్యక్షుడు జక్కుల హరీశ్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా కుంకుమ పూజలు..! తరలి వచ్చిన మహిళలు..

**-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు వినాయక చవితి పండుగ అద్దం పడుతుంది,-అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి**





**నేటి కేసరి మంచిర్యాల ఆగష్టు 29**

జిల్లాకేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించేందుకు భక్తులు, మహిళలు తరలి వచ్చారు.. వంద ఫీట్ల రోడ్డు వద్ద అంజనీ పుత్ర సంస్థ కార్యాలయ ఆవరణ లో కొలువైన లంబోదరుని వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి, ఒకరికొకరు వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. గణనాథుని వద్ద మహిళలు కోలాటాలు ఆడి భక్తులను అలరించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు వినాయక చవితి పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు ప్రేమను రాగాలతో కలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నారు. అనంతరం మహిళా మణులతో 3000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, సంస్థ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటు లో పంచాయితీ ఓటర్ జాబితా



**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, నేటికేసరి**

గ్రామపంచాయతీ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలను ఎంపీడీవో దామోదర్ కార్యాలయం, గ్రామపంచాయతీల్లో అందుబాటులో ఉండేందుకు ప్రదర్శించారు. ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ, త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ బూత్ వివరాలు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీలోగా లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేయాలన్నారు. ప్రజలు ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వర్షానికి నీటిలో మునిగిన 430 ఎకరాలు పంట పొలాలు -వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, నేటికేసరి**



అకాల వర్షానికి 430 ఎకరాలు పంట పొలాలు మునిగినట్లు వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. చిన్నశంకరంపేట వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీ ప్రసన్న శుక్రవారం మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు మండలంలో పంట పొలాలు ప్రాథమిక అంచనా ప్రకారం 430 ఎకరాలు మునిగినట్లు 550 మంది రైతులను గుర్తించినట్లు రైతులు ఆధైర్యపడవద్దని ప్రభుత్వం సూచన మేరకు త్వరలో పంట నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు.

## రోడ్ల వాగు మెన్ కెనాల్ ను పరిశీలించిన మాజీ మంత్రి



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29 :**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని రోళ్లవాగు మేన్ కెనాల్ గండి పడడంతో కెనాల్ పరిశీలించి కమ్మనూరు కలమడుగు బ్రిడ్జి వద్ద వరద తీవ్రతను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. ఎస్ ఆర్ ఎస్ పి 5 లక్షల 25 వేల క్యూసెక్కులు కడెం 30,000 పైన క్యూసెక్కులు ఎల్లంపల్లి చేరేవరకు 7 వేల క్యూసెక్కుల పైన విడుదల చేశారని తెలిపారు. మాజీ మంత్రి ఖానాపూర్ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ వరద తీవ్రత ఎక్కువగా ఉంది. అదృష్టవశాత్తు ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగలేదు అని అన్నారు. ముఖ్యంగా పత్తి రైతులకు నష్టం జరుగుతుంది ఎక్కడ అయిన పత్తి రైతులు నష్టపోయినట్టు అయితే పంట వ్యయాన్ని అంచన వేసి ప్రభుత్వం తరపున నష్టపరిహారాన్ని అందించే విదంగా చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి సూచించారు. కలమడుగు గ్రామ ప్రజలు నాయకులు జీవన్ రెడ్డి కి సన్మానం చేశారు. ఆనాడు కలమడుగు బ్రిడ్జి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా మీరు ఆర్ %డ% బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగింది బ్రిడ్జ్ నిర్మాణం మీతోనే సాధ్యమైంది ఖానాపూర్ జగిత్యాల రాకపోకలు కలవడంతో సౌకర్యాలు పెరిగాయని గ్రామ ప్రజలు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జీవితంలో కలమడుగు కమ్మనూరు , బోర్నపల్లి వంతెనలతో పాటు మిగిలి పోయిన బాధనకుర్తి వంతెన బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి చేసే అవకాశం దక్కడం సంతోషాన్ని చేకూర్చాయి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.

## రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల కార్యదర్శిని గురుకుల పాఠశాలలో సీట్లను కేటాయించాలని కోరిన కోరుట్ల ఎమ్మెల్యే



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29 :**

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల కార్యదర్శి అలుగు వర్షిణి ని కలిసి కోరుట్ల నియోజకవర్గంలో పలు నిరుపేద విద్యార్థులకు స్కూల్ సీట్లను కేటాయించవలసిందిగా కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ కోరారు. శుక్రవారం రోజున రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల కార్యదర్శి అలువు వర్షిని మర్యాదపూర్వకంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కలిశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీ.ఏస్ లత పాల్గొన్నారు.

## 3,75,234 రూపాయల చెక్కును జగిత్యాల మీర్జా అహ్మద్ బేగ్ మసీద్ కమిటీ సభ్యులకు చెక్కు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మీర్జా అహ్మద్ బేగ్ మజీద్ ( ఖాజీ పుర) – అభివృద్ధి పనులకు గతంలో 4 లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శుక్రవారం రోజున 3,75,234 రూపాయల విలువ గల చెక్కును ఎమ్మెల్యే నివాసం వద్ద మీర్జా అహ్మద్ బేగ్ మజీద్ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ ని మజీద్ కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్,మాజీ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్,చెట్పల్లి సుధాకర్ ,మైనారిటీ నాయకులు మీర్ ఖాజిం అలీ, సలాఉద్దీన్ మున్నా , షజ్జీ ఫిరోజ్, సుభాన్, ఫరూక్, జాఫర్, మైనార్టీ నాయకులు,మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి: బీజేపీ



**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, నేటికేసరి**

వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని చిన్నశంకరంపేట బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. మండలంలో వర్షాల కారణంగా పంట నష్టం, ఇళ్లు కూలిపోవడం భారీగా జరిగిందని అన్నారు. దీనిపై అధికారులు వెంటనే అంచనా వేసి నివేదికను జిల్లా అధికారులకు పంపించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా ఎమ్మెల్యే కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో వర్షంలో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, ఆకుల రాజు, మేడి శ్రీను, మల్ల దేవరాజు పాల్గొన్నారు,

# డబ్బు ఆడిస్తున్న ఇండో పాక్ క్రికెట్

'రక్తమూ, నీరూ కలిసి ప్రవహించవు' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. పహల్గాం ఉగ్ర దాడి వెన్వెంటనే ఆరు దశాబ్దాల సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ పాకిస్థాన్‌కు చేసిన హెచ్చరిక అది. రక్తం నీటితో కలిసి ప్రవహించక పోవచ్చుగానీ అది తప్పకుండా క్రికెట్ క్రీడతో కలిసి కచ్చితంగా ప్రవహిస్తుంది. మరో పక్షం రోజుల్లో ఆసియా కప్ క్రికెట్ ప్రారంభమవనున్నది. క్రికెట్ అభిమానులు అందరూ మరీ ముఖ్యంగా భారత్–పాక్ క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌లకు మోదీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్‌లు ద్వైపాక్షిక సంబంధాలు, బహుళ పాక్షిక ఈవెంట్స్ మధ్య ఒక విలక్షణ వ్యత్యాసాన్ని కల్పిస్తాయని ప్రధానమంత్రి అన్నారు. అంతేకాకుండా అవి అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల ఆతిథేయిగా భారత్‌ను ఎక్కువగా ఇష్టపడేట్టు కూడా చేస్తాయని ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం సూత్రబద్ధంగా 2012 నుంచి అనుసరిస్తున్న అఖిత మార్గదర్శక సూత్రాలకే అంటిపెట్టుకుని ఉన్నది: ఆనాటి నుంచి భారత్, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు అంతర్జాతీయ టోర్నమెంట్స్‌లో ఆడుతున్నవి మాత్రమే. భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రీడా సంబంధాలు సుదృఢమవ్వాలని సుదీర్ఘకాలంగా ఆకాంక్షిస్తున్న క్రికెట్ అభిమానిగా ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ పట్ల ప్రభుత్వ వైఖరిని ఎటువంటి ఆక్షేపణ లేకుండా స్వాగతిస్తున్నాను. ఈ విశాల ఉపఖండాన్ని క్రికెట్ ఏకం చేస్తున్నది. భిన్న వర్గాల ప్రజల మధ్య స్నేహ బంధాలను నిర్మిస్తోంది. ప్రజల మధ్య స్నేహసేతువులను నిర్మించేవి, నిర్మించగలిగేవి ఆటలే కదూ? క్రికెట్ అభిమానిగా నా మధుర జ్ఞాపకాలలో ముఖ్యమైనవి భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లే. కోట్లా స్టేడియంలో అనిల్ కుంబ్లే పది వికెట్లు తీసుకోవడం, 2003 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో సచిన్ టెండూల్కర్ అనితర సాధ్యమైన బ్యాటింగ్ నుంచి షార్జాలో జావేద్ మియాందాద్ చివరి బంతి ఆరు పరుగులు దాకా, ఇండో–పాక్ క్రికెట్ వీక్షకులలో అంతిమ భావోద్వేగ ఆశా నిరాశలను ప్రస్ఫుటీకరిస్తుంది. ఆ ఉద్విగ్నతలలో కలహాశీల గత, వర్తమాన చరిత్రలు బంధితమవుతాయి. ఒక ఇమ్రాన్ ఖాన్, ఒక సునీల్ గవాస్కర్ మధ్య, ఒక షోయబ్ అఖ్తర్, వీరేంద్ర సెహ్వాగ్ మధ్య పోటాపోటీ ఆట క్రికెట్ సౌందర్యాన్ని కళ్లకు గట్టిస్తుంది. ఆ ప్రామాణిక క్రీడా నైపుణ్య ప్రభావం ఆటస్థలం ఆవల కూడా అమితంగా ఉంటుంది.

అయితే ఇప్పుడు ఆసియా కప్ క్రికెట్ రేకెత్తిస్తున్న భావోద్వేగాలు భిన్నమైనవి. కేవలం రెండు నెలల క్రితమే సంభావ్య అణుయుద్ధం అంచుల నుంచి వెనక్కి వెళ్లిన రెండు దేశాల క్రికెట్ టీమ్‌ల మధ్య జరగనున్న మ్యాచ్ ఇది. పహల్గాంలో సంభవించింది మాటల్లో చెప్పలేని రాక్షస చర్య. ఆసేతు హిమాచలం సకల భారతీయులను కలవరపెట్టిన దురాగతమది. అయినప్పటికీ పాకిస్థాన్ సైనిక రాజ్యం ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాము స్వయంగా ప్రోత్సహించిన ఉగ్రవాదం సృష్టించిన మహా బీభత్సానికి ఆ సైనిక రాజ్యం ఎలాంటి బాధ్యత తీసుకోవడానికి సుముఖత చూపలేదు. సామాన్య భారత పౌరులపై జరిగిన ఆ దాడిని 'తప్పుడు జెండా చర్య' (ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్ –నిజమైన బాధ్యులను దాచిపెట్టి మరొక పార్టీ లేదా సంస్థపై నిందమోపే ఉద్దేశంతో నిర్వహించే రహస్య చర్య)గా అభివర్ణించేందుకు ఒక మొరటు ప్రయత్నం జరిగింది. ఉగ్రవాద సంస్థ లష్కర్ ప్రేరిత 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' క్రూరత్వాన్ని యథావిధిగా కప్పిపుచ్చారు. పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారత్ న్యాయబద్ధమైన ఆందోళనలను కనీస మాత్రంగానైనా అంగీకరించేందుకు కూడా తిరస్కరించడం జరిగింది. పహల్గాం ఘటనకు కొన్ని వారాల ముందు ద్విజాతి సిద్ధాంతాన్ని సంపూర్ణంగా సమర్థించిన పాక్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ భారత్ పట్ల విషం చిమ్మడాన్ని కొనసాగిస్తూ ఉండగానే ఆయనకు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించారు. ద్రోహ బుద్ధితో వ్యవహరించే పాక్ సైనిక–రాజ్యం కుట్రలు, కుతంత్రాలకు అంతర్జాతీయ క్రికెటర్లు ఎలా స్పందించాలి? 'వెయ్యి గాయాల'తో భారత్ రక్తమోడేలా చేసేందుకు ప్రయత్నిస్తున్న రాజకీయ వ్యవస్థ అనాగరికత నుంచి స్ఫూర్తిదాయక క్రీడ క్రికెట్ విలక్షణత, స్వచ్ఛతను సంరక్షించడం సాధ్యమవుతుందా? సూత్రప్రాయంగా సాధ్యమే, వాస్తవంగా అయితే కానేకాదు. పహల్గాం దాడి తరువాత భారత ప్రజలకు సంఘీభావం, సహానుభూతి తెలుపుతూ పాకిస్థాన్ క్రికెట్ సమాజం నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా ఎలాంటి ప్రకటన చేయలేదు. చేయకపోగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీది రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఆ ఉగ్రవాద దాడికి భారత సైన్యానిదే బాధ్యత అని ఆరోపించారు. ఇటువంటి నిందారోపణ చేసింది ఆయన ఒక్కరే కాదు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ షాబాద్ షరీఫ్, ప్రభుత్వంలో మంత్రి కూడా అయిన మోహిసిన్ నఖ్వీ ఏమన్నారో చూడండి: 'పాకిస్థాన్ అణ్వాయుధ రాజ్యం. మాతో క్రికెట్ ఆడేందుకు తిరస్కరించే ధైర్యం భారత్‌కు లేదు. అలా తిరస్కరిస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో వారికి తెలుసు'. న్యూఢిల్లీ పట్ల పాకిస్థాన్ పాలనా వ్యవస్థలో ఎంత విరోధ భావం ఉన్నదో పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చీఫ్ విద్వేష ప్రకటనలు స్పష్టం చేస్తున్నాయి. సరే, మన దేశంలోనూ పాకిస్థాన్ పట్ల ఒంటికాలిపై లేచి ఆగ్రహోదగ్రులయ్యేవారు చాలా మంది ఉన్నారు. పాకిస్థాన్‌ను శాశ్వతంగా నిర్మూలించాలని వారు తరచు యుద్ధోన్మాద ప్రేలాపనలు పేలుతుంటారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో వాఘాకు ఆవల, ఈవల మీడియా నిష్పాక్షికంగా వ్యవహరించ లేదు. భారతీయ మీడియా అయితే కొంచెం ఎక్కువ కలహాశీలంగా వ్యవహరించింది కూడా. సంస్థాగతమైన ప్రవర్తనా నియమావళి పూర్తిగా కూలిపోయింది. న్యూస్ యాంకర్ల ప్రదర్శనాత్మక జాతీయవాదం ఇప్పుడు న్యూస్ టీవీ వ్యాకరణంలో అంతర్భాగమై పోయింది.

ఇటువంటి పరిస్థితులలో ఇండో–పాక్ క్రికెట్ మ్యాచ్ ఇరు దేశాల ప్రజలకు ఉపశమనం కలిగిస్తుందా? స్నేహాన్ని కుసుమింప చేస్తుందా? అలా జరిగేందుకు ఆస్కారం లేదు. రాజకీయ, మీడియా వర్గాల సంకుచిత వైఖరులు అటువంటి శుభస్కర పరిస్థితులను అనుమతించవు. 2004లో నేను పాకిస్థాన్‌లో పర్యటించాను. ఒక టెస్ట్ సిరీస్‌లో పాకిస్థాన్‌ను భారత్ ప్రప్రథమంగా ఓడించిన సందర్భమది. అయినా భారతీయ క్రికెటర్ల పట్ల పాకిస్థానీయులు ఎనలేని సుహృద్భావాన్ని చూపారు. అపూర్వ గౌరవ మర్యాదలు చేశారు. ప్రజల స్థాయిలో వర్ధిల్లే సంబంధాలు ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయో పాకిస్థానీయుల నడవడి స్పష్టం చేసింది. భారత్– పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మెరుగుపడతాయనే ఆశాభావం మిణుకుమన్నది. లాహోర్‌లో ఒక సాయంత్రం నన్ను క్రికెట్ అభిమానులు చుట్టుముట్టారు. 'బాలాజీ ధీరే చలో' అని గానం చేశారు. అది భారతీయ ఫాస్ట్ బౌలర్ లక్ష్మీపతి బాలాజీ గురించిన ప్రస్తావన. అనుక్షణం మందహాసం చేస్తుండే బాలాజీ మోము పాకిస్థానీయుల హృదయాలను గెలుచుకున్నది. అలాగే 1999లో చెన్నైలో ఇండో–పాక్ మ్యాచ్‌లో కొద్ది తేడాతో భారత్ ఓడిపోయింది. అయినప్పటికీ స్టేడియంలో ఉన్న భారతీయ క్రికెట్ అభిమానులు పాకిస్థానీ క్రీడాకారులకు జేజేలు పలికారు. వారిని మనసారా అభినందించారు.

-ఎడిటర్

# గ్రామ పంచాయతీల అభివృద్ధికై మౌలిక సదుపాయాల కల్పనకు సమీక్షా సమావేశం

**కార్యదర్శి పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్**



నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29 : జగిత్యాల జిల్లా గిరిజనఅభివృద్ధి శాఖ, జగిత్యాల ఆధ్వర్యములో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి అలగు వర్షిని అధ్యక్షతన జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాల కల్పనకు జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో శుక్రవారం రోజున సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండలాల వారిగా విద్యా, వైద్యం, విద్యుత్, రోడ్లు, మంచినీటి వసతి, డ్రైనేజ్ , మొదలైన అంశాల వారిగా ఉన్నటువంటి వసతులు, వాటి స్థితిపై అధికారులు సమర్పించిన నివేదికలకు రాష్ట్ర గిరిజన అభివృద్ధి శాఖ కార్యదర్శి పరిశీలించారు.గిరిజన గ్రామ పంచాయతీ లోని ప్రతి తండాకు అనుసందానం లేని రోడ్లు, సిసి రోడ్లు నిర్మాణము, పాఠశాలలలో తరగతి గదులు, వంట గది, టాయ్ లెట్స్ నిర్మాణము, అంగన్ వాడి కేంద్రాల భవన నిర్మాణము, కమ్యూనిటి భవనములు, మహిళాశక్తి భవనములు, విద్యుత్, వీది దీపాల సదుపాయములు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు, పశువైద్య శాలల నిర్మాణము, లైబ్రరీలు, బస్ షెల్టర్స్ ఏర్పాటు మొదలైన అన్ని రకాల మౌళిక వసతుల నిర్మాణము కొరకు కావలసిన నిధులు రూ. 81.00 కోట్లు అంచనాలను సమీక్షించి, అంశాల వారిగా వాటి కాలసిన నిధులను మంజూరి చేయడం జరుగు తుందని తెలిపినారు. ఇంకా మెరుగైన సదుపాయాల కోసం కావలసిన ప్రణాళికలను తయారు చేయవల సిందిగా జిల్లా కలెక్టర్ కి సూచించారు.ఈ సమావేశము లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లతా, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్ కుమార్ ఆర్ %డ% బి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగిత్యాల, ఆర్డిఓ కోరుట్ల, ఆర్ డి ఓ మెట్ పల్లి, ఆర్డీవో, జగి త్యాల డి ఆర్ డి ఓ జగిత్యాల డి ఎం – హెచ్ ఓ, వివిధ శాఖల అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తహసిల్దార్ కార్యాలయాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్

**సిద్ధిపేట నేటి కేసరి 29**



శుక్రవారం సాయంత్రం కోహెడ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయి లో సందర్శించారు.భూ భారతి అవగాహన సదస్సులో మండలా ల్లో స్వీకరించిన దరఖాస్తులను డిస్పోజల్ ప్రక్రియను ఎన్ని పెండింగ్ లో ఉన్నాయనీ ఆరా తీసి డిస్పోసల్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని తహసిల్దార్ సమీర్ హైమద్ ఖాన్ నీ ఆదేశించారు.అలాగే ఆదాయ, కుల,రెసిడెన్షియల్,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్పెండింగ్ అప్లికేషన్ లను పరిశీలిస్తూ సెక్షన్ అధికారులు ప్రతి అప్లికేషన్ చెక్ చేసి నిర్ణిత కాల వ్యవధిలో తప్పనిసరిగా సర్టిఫికెట్స్ ఇష్యూ చెయ్యాలని ఆదేశించారు.కార్యాల య సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.అనంతరం మండలం లోని శనిగరం రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు.క్రితం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రిజర్వాయర్ గుండా మత్తడి దూకడంన్నీ చూసి మంత్ర ముగ్ధులయ్యారు.చుట్టూ కొండల మధ్య నీరు జలపాతం లా దూకుతున్న దృశ్యాన్ని ఫోన్ లో వీడియో తీసుకున్నారు. రిజర్వాయర్ మత్తడి ప్రాంతానికి చూడ్డానికి లోపలికి పర్యాటకులు ఎవ్వరు వెళ్లకూడదని,ప్రవాహం ఉధృతి వాళ్ళ ఏదైనా ప్రమాదం జరిగే ఆస్కారం లేకపోలేదని పర్యాటకులకు సూచించారు.

## సామాన్యుడిలా మానసిక వికలాంగుల మధ్య జన్మదిన వేడుకలు

### చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసిన సిద్దిపేట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ



**సిద్దిపేట నేటి కేసరి 29**



అంగు ఆర్భాటాలు లేకుండా ఒక సామాన్య వ్యక్తిగా సాదాసీదాగా మానసిక వికలాంగుల మధ్య కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు జరిగాయి.శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ని అభయ జ్యోతి మానసిక వికలాంగుల కేంద్రం లైన్స్ క్లబ్ లో చెందిరెడ్డి అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్మల రాణి జోషి ఫౌండర్ సమక్షం లో మానసిక వికలాంగులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు మానసిక వికలాంగులతో కలిసి తన పుట్టినరోజు జరుపుకోవాడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు.వీరి ఆలన పాలన కు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అభయ జ్యోతి మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకులకు తెలియజేశారు.అనంతరం మానసిక వికలాంగులకు భోజనం వడ్డించి కొంత సమయాన్ని కేటాయించి వారితో ముచ్చటిస్తూ సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు,బొమ్మల యాదగిరి, దాస అంజన్న,కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్, పూజాల గోపిక్రిష్ణ,మార్క సతీష్, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,షాబుద్దీన్,మేరుగు రాజు,చెంది శ్రీనివాస్ ముదిరాజ్,రాజేష్ ఖన్నా,పంతం శ్రీనివాస్, అనిల్,సీత బాలు,వంశీ,సాయి ప్రతాప్,రాకేష్, రజని, సన,కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**సిద్దిపేట నేటి కేసరి 29**



నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామం లో గల దాదాపు 300 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ కర్మగారాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. కర్మాగార ఆవరణ మొత్తం కలియతిరి. ఆయిల్ ఫామ్ కర్మగార పనులు తుది దశకు చేరుకున్న మూలంగా యంత్రాలు నడిచే ప్రక్రియలో మొదటి దశ నుండి ఆయిల్ ఉత్పత్తి దశ మరియు క్రూడ్ ఆయిల్ తయారీ వరకు క్షుణ్ణంగా పరిశీలించారు.కర్మాగార ఆవరణలో రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని,పక్కన డ్రైనేజీ నిర్మాణ సైతం వేగంగా పూర్తి చేయాలని ఆయిల్ఫేడ్ అధికారులకు ఆదేశించారు.మిగతా ఫ్యాక్టరీ పనులు సైతం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఉద్యానవన,ఆయిల్ ఫైడ్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ,ఆయిల్ ఫైడ్ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 25 మందికి 46,500/- వేల రూపాయల జరిమానా

**సిద్ధిపేట నేటి కేసరి 29**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా,చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 25 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 25 మందికి ? 46,500/–వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు

## విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న తాసిల్దార్ మనిధర్...!





**నేటికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి: ఆగస్టు: 29.**

అశ్వాపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామంలో వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసుకున్న గణనాధుని దర్శించుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో ధూప దీప నైవేద్యాలైన ఉండ్రాళ్లు, కుడుములు, ఎలక్కాయ, అటుకులు, పులిహోర మరియు అనేక రకాల పూలతో వినాయకుడిని పూజించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గణనాధుని కృపాకటాక్షంతో ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, తులతూగాలని ప్రార్థించారు. అనంతరం కమిటీ వారు మణిధర్ ను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తూముసత్యం, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సోమ వెంకటరెడ్డి పంపన బన్ను, సోమ శ్రీకాంత్ రెడ్డి, మధు,అడిదల సాయి, రాజేష్, చాగంటి శ్రీనివాస్ రెడ్డి, సతీష్, పంపన సత్యనారాయణ, జీడిపల్లి సత్తిరెడ్డి, శివ, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు



**కొడిమ్యాల : ఆగస్టు 29 ( నేటి కేసరి)**

జాతీయ క్రీడా దినోత్సవం, మరియు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తక్కళ్ళపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు రన్నింగ్, వాలీబాల్, కబడ్డీ తో పాటు వివిధ రకాల ఆటలపోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.గెలుపొందిన విద్యార్థులనుగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి.శాంతిరాజు పి.డి. అంకం శేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**నేటి కేసరి పాల్వంచ ఆగస్టు 29.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి కలెక్టర్ ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,024 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,033, మహిళలు 3,43,967 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 30 సాయంత్రం లోపు ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా మండల కార్యాలయాల్లో తెలియజేయాలని ఆయన తెలిపారు. అభ్యంతరాల సవరణ అనంతరం సెప్టెంబర్ రెండున తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది ఓటర్ల జాబితా వార్డుల ప్రకారం ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాలలో కల్పించవలసిన మౌలిక వసతులు లేదా సమస్యల పరిష్కారాలను తమ దృష్టికి తేవడం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరి స్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్, బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి రేగా కాంతారావు, సిపిఐ ఎస్. శ్రీనివాస్, సిపిఎం ఏ.సత్య నారాయణ, భారతీయ జనతా పార్టీ నరేందర్, నోములబాలు, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ రాంబాబు మరియు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను పరిశీలిస్తున్న చల్లా రాజేష్..!



**నేటికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి :ఆగస్టు: 29.**

అశ్వాపురం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం,రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు విడుదల చేసిన ఓటర్ జాబితాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు, శుక్రవారం అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ జాబితాను పరిశీలిస్తున్న...ఏస్సి సెల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా రాజేష్. అదేవిధంగా ఓటర్ జాబితాలోని పలు అంశాలపై పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగ్గారం గ్రామానికి చెందిన కడారి సాయిబాబా, నదియా దంపతుల కుమార్తె మోక్షిత ఓణీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు కాలవ విజయరావు, మామిడి నరేష్, గుంటక లాలయ్య, బోడికి రాంబాబు, పి సహదేవ్, సైదులు పుల్లారావు, ఇసంపల్లి సురేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రాల హన్మిరెడ్డి ఆశయ బాటలో సాగుదాం

**–హన్మిరెడ్డి 5వ వర్ధంతి, –సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్.**



**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ ఆగస్టు 30**

పేదల రాజ్యం స్థాపన కోసం నిరంతరం కృషి చేసిన సిపిఐ మాజీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గుర్రాల హన్మిరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ పుల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గడిపె మల్లేశ్ మల్లేశ్ మాట్లాడుతూ గుర్రాల హన్మిరెడ్డి ఆశించినట్లగా నేడు పేదలకు న్యాయం జరగడం లేదని పాలక ప్రభుత్వాలు ధనవంతులకు కొమ్ము కాస్తు పేదలకు అన్యాయం చేస్తున్నారని దీనిని ప్రతిఘటించేందుకు నేటి సమాజంలో యువత ముందుకు రావాలని అప్పుడే గుర్రాల హన్మిరెడ్డికి అసలైన నివాళి అని ఆయన చూపిన పోరాట బాటలో సిపిఐ నాయకత్వంలో పాలకుల విధానాలు దోపిడీని అంత మోందించేందుకు యువత ముందుకుగడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, మహిళా సమాఖ్య పట్టణ, మండల కన్వీనర్ పెద్ది నిర్మల,కొమ్ముల జమున,సంగెం సమత, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య,సిపిఐ నాయకులు పుదరి రఘుపతి,
యం.డి.అక్బర్,పున్న మైసయ్య,పెట్టుగడి గణేష్, రుఖ్మచారి,పున్న ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం

**–జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్**




**సిద్దిపేట నేటి కేసరి 29**

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె.హైమావతి,జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూఅబ్దుల్ హమీద్ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం జిల్లా కలెక్టర్మాట్లాడుతూ జిల్లాలో 508 గ్రామపంచాయతీ లలో 4508 పోలింగు స్టేషన్ లలో 1- 7- 2025 తేదీ వరకు 6,55,958 ఓటర్లు ఉన్నారు.ఈ 508 గ్రామపంచాయతీలలో ఓటర్ లిస్ట్ పబ్లిష్ చేయడం జరుగుతుందని వేరు వేరుగా ఇంటి నెంబర్ ఉన్న కుటుంబ సభ్యులను ఒకే వార్డులో చేర్చే సవరణ చేయడం జరిగిందనీ డెత్ అయిన వారి వివరాలు లిస్ట్ లో మార్కింగ్ చేసి డెత్ అని వస్తుందని తెలిపారు. ఈ ఓటర్ జాబితాపై ఇతరత్రా ఎలాంటి సందేహాలు ఉన్నట్లయితే ఆయా గ్రామపంచాయతి లో లేదా మండల ఎంపిడిఓ కార్యాలయం లో అప్లికేషన్ పెట్టుకోవాలని తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి దేవకీ దేవి,వివిధ పార్టీప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ నర్సంపేట డిపో... సహాయ మేనేజర్ గా రాజశేఖర్...



**నర్సంపేట , నేటి కేసరి, ఆగస్టు 29**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఆర్టీసీ నర్సంపేట డిపో సహాయ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన కె. రాజశేఖర్ కు శుక్రవారం నర్సంపేట డిపోకు చెందిన బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ లో బస్సు భవన్ లో గత కొంత కాలంగా పని చేస్తున్న కె. రాజశేఖర్ ఇటీవల బదిలీపై ఆర్టీసీ నర్సంపేట డిపోకి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్ వరంగల్ –1 డిపోకి బదిలీపై వెళ్లారు. కాగా డిపోకు చెందిన బీసీ ఉద్యోగులు రాజశేఖర్ కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిపోకు చెందిన బీసీ ఉద్యోగులు ఉద్యోగరీత్యా ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని, ప్రోత్సాహం, సహకారం అందించాలని కోరగా సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు, ఏడీసీ మంచిగ మల్లికార్జున్, సముద్రాల రవీందర్, బొడిగె రాజు, ఆకుల వనిత, శ్రీరామోజు రవీంద్రచారీ, బూర ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట నేటి కేసరి 29**

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాఅభివృద్ధి శాఖ మరియు ఏంజీఎన్ఆర్ఈజీఎస్ కిందచేపడుతున్న పనుల గూర్చి ఎంపీడీవోలు, ఎంపీఓ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ,గృహ నిర్మాణ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏంజీఎన్ఆర్ఈజీఎస్ కింద జిల్లాలో వివిధ గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి సెంటర్,సెగ్రిగేషన్ షెడ్,కమ్యూనిటీ శానిటరీ క్యాంప్లెక్స్ కోసం స్థల అన్వేషణ కోసం ఆయా మండలాల్లో తహసీలదార్లతో చర్చించి అందుకు కావలసిన స్థలాన్ని సేకరించుకోవాలి.జిల్లాలో పనుల జాతర కార్యక్రమంలో శంకుస్థాపన చేసిగ్రామంచాయతి భవనాలు,అంగన్వాడి సెంటర్ లను ఏజెన్సీ ఫైనల్ చేసి వెంటనే ప్రారంభించాలనీ,చేసే పనులు మాత్రం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాలంలోపు పూర్తి చెయ్యాలని పంచాయతీ రాజ్ ఇంజనీర్ అధికారులను ఆదేశించారు.ఈజీఎస్ కింద పండ్ల తోటల పెంపకం ఈ సంవత్సర లక్ష్యం 1335 ఎకరాలు నిర్దేశించారు. వర్షాకాలం దృష్ట టార్గెట్ తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. ల్యాండ్ ఐడెంటిఫై, ఫిట్టింగ్ ప్లాంటింగ్ వేగంగా పూర్తి చెయ్యాలి.వివిధ హాస్టల్ గార్డెన్ లో మునగ, కరివేపాకు, నిమ్మ మొక్కలు పెట్టాలి.వనమహోత్సవ లక్షాన్ని 100% పూర్తి చేసినందుకు అందరిని అభినందించారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద డ్రైన్స్ మరియు కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణం లకు స్థల అన్వేషణ చేసి కట్టేందుకు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల పురోగతి గూర్చి ఎంపీడీవో లతో మాట్లాడుతూ 100 % గ్రౌండింగ్ అవ్వాలని కట్టుకోడానికి సుముఖంగా లేని వారిని తొలగించి అర్హులైన లబ్ధిదారునికి అందివ్వాలని ఇంజనీర్ అధికారులు ప్రతి ఇల్లు విసిట్ చెయ్యాలని ఆయా స్థాయిలో పూర్తి కాగానే పోటో క్యాప్చర్ చేసి అప్లోడ్ చేస్తే పే మెంట్ సైతం త్వరగానే వస్తాయని తెలిపారు.జిల్లాలో అధిక వర్షబావ పరిస్థితి వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున డ్రై డే కార్యక్రమాన్ని గ్రామాల్లో అత్యంత పగడ్బందీగా నిర్వహించాలని ఇండ్లలో ఎక్కడ కూడా నీటి నిలువలు ఉండకుండా చెత్త సేకరణ చెయ్యాలని ఆదేశించారు. అలాగే అన్ని పి హెచ్ సి, సి హెచ్ సి, సబ్ సెంటర్లలో వ్యాధులకు సంబంధించి ప్రభుత్వంగా ఉండాలని అన్ని పైత్య పరికరాలు మెడిసిన్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య శాఖ అధికారులకు తెలిపారు. అలాగే నిర్మాణం లో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం లో ఉన్నవి పూర్తి చెయ్యాలని,పనులు మొదలు పెట్టనవి ప్రారంభించి నిర్ణిత కాలం లోపు పూర్తి చెయ్యాలని అలాగే పిఎచ్ సి లలో మేజర్ మైనర్ పనులు సైతం పూర్తి చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రమేష్,డిఆర్డిఓ జయదేవ్ ఆర్య,డిఎంహెచ్వో ధనరాజ్,బి డబ్ల్యు ఓ లక్ష్మీ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న తాసిల్దార్ మనిధర్...!





**నేటికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి: ఆగస్టు: 29.**

అశ్వాపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామంలో వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసుకున్న గణనాథుని దర్శించుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో ధూప దీప నైవేద్యాలైన ఉండ్రాళ్లు, కుడుములు, ఎలక్కాయ, అటుకులు, పులిహోర మరియు అనేక రకాల పూలతో వినాయకుడిని పూజించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గణనాథుని కృపాకటాక్షంతో ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, తులతూగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తూముసత్యం, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సోమ వెంకటరెడ్డి పంపన బన్ను, సోమ శ్రీకాంత్ రెడ్డి, మధు,అడిదల సాయి, రాజేష్, చాగంటి శ్రీనివాస్ రెడ్డి, సతీష్, పంపన సత్యనారాయణ, జీడిపల్లి సత్తిరెడ్డి, శివ, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నియామకానికి సెప్టెంబర్ రెండవ 2-9- 2025 తారీకు ముఖాముఖి

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సిద్దిపేట

**సిద్దిపేట నేటి కేసరి 29**




సిద్దిపేట జిల్లాలోని యు పి హెచ్ సి నాసర్ పుర మరియు అంబేద్కర్ నగర్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసేందుకు అర్హులైన ఎంబిబిఎస్ అభ్యర్థులకు సెప్టెంబర్ రెండవ తారీఖు న కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత ఆసక్తి కలిగిన వైద్యులుసెప్టెంబర్ రెండవ తారీకు ఉదయం 10 గంటలకు అభ్యర్థులు తమ వర్జినల్ సర్టిఫికెట్లతో పాటు,ఎంబిబిఎస్ తెలంగాణ రాష్ట్రం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న ధ్రువ పత్రాలతో ముఖాముఖి కొరకు హాజరుకావాలని ఆమె తెలిపారు.

# యువ కెరటం కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**కూకట్ పల్లి : నేటి కేసరి :**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి ప్లాజాలో ప్లాజా క రాజా పేరిట కొలువుదీరిన గణనాథుడిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. ప్లాజా క రాజా వినాయకుడికి పూజలు నిర్వహించిన అనంతరం మండపం వద్ద యువ కెరటం న్యూ వేంకటేశ్వర మొబైల్స్ షాపు, కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దఎత్తున అన్న ప్రసాద సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణి శివకృష్ణ మాట్లాడుతూ, విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే వినాయకుడికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. కొన్ని సంవత్సరాలుగా పద్మావతి ప్లాజాలో వివిధ రూపాలలో కొలువుతీరుతున్న గణనాథుడికి భక్తులతో కలిసి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో ప్లాజా కా రాజా గణేశుడి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో మరింత గొప్పగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవ, తోట భాస్కర్, శ్రీపతి, ప్రసాద్ ప్రభృతులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా వనం వినయ్‌కుమార్.

**–జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన.**

**– న్యాయధికారి వినయ్**

**నేటి కేసరి పాల్వంచ ఆగస్టు 29.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన వనం వినయ్‌కుమార్ కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు.

ఈ క్రమంలో ఆయన రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా శుక్రవారం వినయ్‌కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# మౌళిక సదుపాయాల కల్పనకు పాత్రికేయుల సమావేశం





**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29**

గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలగు వర్షిని, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ నిర్వహించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిణి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ, జగిత్యాల ఆధ్వర్యములో గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరి అలగు వర్షిని అధ్యక్షతన జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాల కల్పనకు జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోమండలాల వారిగా 23 అబిడేషన్ తాండాలు గుర్తించారు అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికయింది విద్యా, వైద్యం, విద్యుత్, రోడ్లు, మంచినీటి వసతి, డ్రైనేజ్ , మొదలైన అంశాల వారిగా ఉన్నటువంటి వసతులు, వాటి స్థితిపై అధికారులు సమర్పించిన నివేదికలకు పరిశీలించినారు తెలిపారు గిరిజన గ్రామ పంచాయతీ లోని ప్రతి తండాకు అనుసందానం లేని రోడ్లు, సిసి రోడ్లు నిర్మాణము, పాఠశాలలలో తరగతి గదులు, వంట గది, టాయ్ లెట్స్ నిర్మాణము, అంగన్ వాడి కేంద్రాల భవన నిర్మాణము, కమ్యూనిటి భవనములు, మహిళాశక్తి భవనములు, విద్యుత్, వీది దీపాల సదుపాయములు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు, పశువైద్య శాలల నిర్మాణము, లైబ్రరీలు, బస్ షెల్టర్స్ ఏర్పాటు మొదలైన అన్ని రకాల మౌళిక వసతుల నిర్మాణము కొరకు కావలసిన నిధులు రూ. 81.00 కోట్లు అంచనాలను సమీక్షించి, అంశాల వారిగా వాటి కాలసిన నిధులను మంజూరి చేయడం జరుగుతుందని తెలిపారు . ఇంకా మెరుగైన సదుపాయాల కోసం కావలసిన ప్రణాళికలను తయారు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కి సూచించినారు.ఈ ప్రెస్ మీట్ సమావేశంలో సంక్షేమ శాఖ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో అధ్వాన్నంగా మారిన

# మధ్యాన్న భోజన పథకం...!

**- కుళ్ళిన గుడ్లు, పాడైన కూరగాయలు వాడుతున్న సదరు కాంట్రాక్టర్...**
**- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ప్రధానోపాధ్యాయులు సిబ్బంది.**
**- అసలే పిల్లలకు ఆట స్థలం లేదని బాధపడుతుంటే ఉన్న ఆ కొద్ది స్థలంలో కూడా టీచర్లు కార్లు పార్కు చేసి స్కూల్ ఆవరణను బురదమయం చేస్తున్నారని ఆరోపిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.**
**- అన్నం బాగోలేదని ప్రధానోపాధ్యాయులు కు కంప్లైంట్ చేసిన పిల్లలపై కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్న సిబ్బంది అంటూ ఆరోపణలు.**



**నేటికేసరి: పినపాక నియోజకవర్గం ప్రతినిధి :ఆగస్టు: 29.**

సారపాక :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల, సారపాక లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం పథకం పై పలు ఫిర్యాదులు వస్తున్నప్పటికీ పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు బోధనా సిబ్బంది.. హై స్కూల్ కు ప్రైమరీ స్కూల్ కు ఒకే దగ్గర భోజనాలు వండి పెట్టడం వలన మధ్యాహ్నాం అన్నం తినే సమయంలో చాలా ఇబ్బందిగా ఉందంటూ చెబుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాల్సిన బోధన సిబ్బంది పట్టింపు లేకుండా వ్యవహరించడంపై పలువురు మండిపడుతున్నారు. విద్యార్థులు తినే అదే భోజనాన్ని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కూడా తినాలని ఓవైపు ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ, విషయాన్ని పెడచెవిన పెట్టి ఎవరి ఇంటి నుంచి వారు క్యారేజీలు తెచ్చుకొని తింటున్న తీరుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులకు పెట్టే భోజనంలో నాసిరకపు ముడి సరుకులు వాడటం వలన ఇలాంటి టీచర్లు సైతం అక్కడ భోజనం చేయకుండా ఎవరి క్యారేజీలు వారు తెచ్చుకుంటున్నారని ఆరోపణలు కూడా లేకపోలేదు. ది. 29 ఆగస్ట్, శుక్రవారం మద్యాన్న సమయంలో.. రోజు మాదిరిగానే భోజనానికి వెళ్లిన విద్యార్థులకు పాడైపోయిన గుడ్లు, పురుగులు పట్టిన అన్నం పెట్టడంతో ఇదేంటని ప్రశ్నించిన విద్యార్థులకు దురుసుగా సమాధానం చెప్పిన ప్రధానోపాధ్యాయులు మరియు బోధన సిబ్బంది. అసలే ఈ హైస్కూల్లో విద్యాబోధన సరింగా లేదని, పిల్లలకు డిస్ప్లే నేర్పించడం లేదని, స్కూల్ ఆవరణను క్లీన్ గా మెయింటైన్ చేయడం లేదని ఎన్నోసార్లు విన్నవించినా మా మాటలు లెక్క చేయడం లేదని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు చెబుతున్నారు. సమస్యలకు నిలయంగా మారిన ఈ ఉన్నత పాఠశాలపై మండల విద్యాశాఖ అధికారి మరియు జిల్లా శాఖ అధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు..ఈ స్కూల్ కి వచ్చే టీచర్లు కార్లు వేసుకొని వచ్చి వారి వాహనాలతో స్కూలుని ఒక పార్కింగ్ గ్రౌండ్ లా చేసి వాడుకుంటున్నారే తప్ప.. స్కూల్ ఆవరణ బురదమయంగా మారి మురుగు నీళ్లు బయటకు పోక, కాలువలు, మరుగుదొడ్లు దుర్వాసన వెదజల్లుతూ..దోమలు విపరీతంగా పెరుగుతున్న పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.స్కూల్లో సరైన పిఈటి టీచర్ మరియు వాచ్మెన్ లేక ఉదయం మధ్యాహ్నాం సాయంత్రం స్కూలు నుంచి పిల్లలు గేటు బయటకు వచ్చి రద్దీగా ఉన్న రోడ్లపై ఇష్టానుసారంగా తిరుగుతూ చుట్టుపక్కల ఉన్న దుకాణాలలో చిరుతిండ్లు కొనుక్కొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారని వాహనాలు రద్దీగా తిరుగుతుండడంతో ఏదైనా యాక్సిడెంట్ జరిగితే స్కూల్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా అంటూ ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు. ఈ విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఈ ఉన్నత పాఠశాలలో ఉన్న పలు రకాల సమస్యలను పునరుద్ధరించాలని తమ గోడు వెల్లపోసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు.విషయం తెలుసుకొని ప్రశ్నించడానికి వెళ్లిన కొందరిపై వ్యంగ్యంగా మాట్లాడిన సదరు టీచర్లపై మరియు మధ్యాహ్న భోజన పథక కాంట్రాక్టర్ వంట చేసే వారిపై జిల్లాస్థాయి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# భార్యను హత్య చేసిన ఘటనలో భర్తకు జీవిత ఖైదు 2500 రూపాయల జరిమాన

## నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరు: జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29 :**

భార్యను హత్య చేసిన ఘటనలో భర్తకు జీవిత ఖైదు, 2500/-రూ జరిమానా విధిస్తూ శుక్రవారం రోజు న న్యాయమూర్తి శ్రీ రత్న పద్మావతి తీర్పును వెలువరించారు. వివరాలు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన అరిపల్లి సత్తయ్య, సుధారాణి భార్యా భర్తలు వీరికి ఇద్దరు కుమారులు. సత్తయ్య ఇంటి వద్ద ఉంటూ ఏ పని చేయకుండా నిత్యం భార్యను వేధిస్తూ ఉండేవాడు. ఇదే విషయంలో భార్యాభర్తలకు తరచూ గొడవలు కావడం జరిగింది. ఈ యొక్క గొడవల కారణంగా సుధారాణి ఇంట్లో నుండి వెళ్లిపోయి వేరే దగ్గర కిరాయి ఉంటూ జీవనం కొనసాగించేది.



సుధారాణి తన కొడుకుల బాగోగులు చూసుకుంటూ ఉండేది ఇది నచ్చని సత్తయ్య, సుధారాణి కి కిరాయి ఉంటున్న ఇంటికి వెళ్లి గొడవను సృష్టిస్తూ, ఎలాగైనా చంపుతాను అని బెదిరిస్తూ ఆమెను చేతితో కొట్టేవాడు. సుమారు 5 నెలల అనంతరం కిరాయి ఇంటిని కాలి చేసి తన సొంత ఇంట్లో భర్తతో వేరుగా ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేది. భార్యాభర్తల మధ్య గొడవ కాగా సత్తయ్య సుధారాణిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో పదునైన ఆయుధంతో సుధారాణి గొంతు కోసి హత్య చేయడం జరిగింది.మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఆరోగ్యం నిందితుని పై కేసు నమోదు చేయగా రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జ్ షీట్ దాఖలు చేసి నిందితుడు సత్తయ్య వయస్సు 57 సంవత్సరాలు ను కోర్టు లో హాజరుపరచగా సాక్షులను విచారించిన సి రత్న పద్మావతి నిందితునికి జీవిత ఖైదు తో పాటు 2500/- జరిమానా విధిస్తూ శుక్రవారం రోజున తీర్పును వెలువరించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై




కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లికార్జున్ , అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, ఎస్.ఐ ఆరోగ్యం, సి ఎమ్ ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ సి ఎమ్ ఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుంది





**ఖానాపురం, నేటి కేసరి, ఆగస్టు 29**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల పరిధిలో క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని ఎస్ ఐ సిహెచ్ రఘుపతి అన్నారు. జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా ఖానాపురం మండలం బుధరావుపేట హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు.ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ రఘుపతి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలలో అత్యున్నత ప్రతిభ చూపాలన్నారు. క్రీడ పోటీల వల్ల స్నేహభావం పెంపొందుతుందన్నారు.అనంతరం రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్ 15 రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ కు ఎంపికైన విద్యార్థి పి. సాయి చరణ్ కు సర్టిఫికెట్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఆరిఫ్ హుస్సేన్ , అధ్యక్షతన వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కె .దేవేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల లో వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29**

జగిత్యాల జిల్లా కేంద్రంలో అయిల్నేని సాగర్ రావు కుమారుడు పంచాయతీరాజ్ ఏఈ సుచరిత్ వివాహం ఇటీవల జరగగా శుక్రవారం రోజున కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తాత్కాలిక ఉద్యోగి సంబారి హరీష్ కుటుంబాన్ని ఆదుకోవాలని మెట్టుపల్లి డిఇ కి వినతి పత్రం



**నేటి కేసరి జగిత్యాల ఆగస్టు 29**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీ పూర్ గ్రామంలో
మూడు నెలల క్రితం భర్తీ పూర్ గ్రామంలో విద్యుత్ ప్రమాదానికి గురైన తాత్కాలిక ఉద్యోగి సంబారి హరీష్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన భార్యకు ఉద్యోగం ఇప్పించాలని బాధితడు హరీష్ తల్లిదండ్రులు సాంబరి చంద్రశేఖర్ భులక్ష్మి దంపతులు మెట్టుపల్లి డి ఈ వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ రోజువారి కూలీలు చేసుకుంటున్న మాకు కుమారుడు సాంబరి హరిష్ తాత్కాలిక ఉద్యోగిగా పనులు చేస్తు జీవనం సాగిస్తున్నాడు అన్నారు. మూడు నెలల క్రితం భర్తీ పూర్ గ్రామంలో హరీష్ (31) కు కరెంట్ షాక్ తగలడంతో కుటుంబం రోడ్డున పడ్డదని, విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ మెట్ పల్లి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం లొ బాధిత కుటుంబ సభ్యులు వినతి పత్రం అందజేశారు. తమను తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం విద్యుత్ సబ్ స్టేషన్ పరిదిలో మెట్ పల్లి పటణనికి చెందిన హరీష్ విధ్యుత్ సహయక తాత్కాలిక ఉద్యోగి(అన్మాన్ గా) ఐదు సంవత్సరాలుగా విదులు నిర్వహిస్తూ జూన్ 12 న బర్దిపుర్ గ్రామంలో విద్యుత్ అంతరాయం పనులు చేస్తూండగా కరెంట్ షాక్ తగిలి కరెంటు పోల్ పై నుండీ పడి గాయలవ్వడంతో గ్రామస్థులు క్షతగాత్రుని మెట్ పల్లి పటణంలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ రేణ అసుపత్రికి తరలించారని రెండు నెలలు వైద్యం తీసుకున్నాక రెండు కాళ్లు ఆ చేతనంగా మారి మంచానికే పరిమితం అయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ అధికారులు నామమాత్రంగా సందర్శించి చేతులు దులుపుకున్నారని విమర్శిం చారు.డ్యూటీ టైం అయిపోయిన తర్వాత లైన్మెన్ ప్రాంక్లిన్ విధులకు తీసుకు వెళ్లాడని ఆవేదన వ్యక్తం చేశారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో కరెంట్ షాక్ తగిలి కింద పడిన నన్ను లైన్మెన్ ప్రాంక్లిన్ పట్టించుకోలేదని హరీష్ అన్నారు. ఇప్పటికీ మూడు నెలలు గడుస్తున్న ఏ ఒక్క అధికారి తనని పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# గంగమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు



**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, నేటికేసరి**

మండలం అంబాజీపేటలోని పెద్ద చెరువు నిండి అలుగు పారుతుండడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి విజయలక్ష్మి భూమా గౌడ్ ఆధ్వర్యంలో మహిళలు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు చెరువు వద్దకు చేరుకొని, పసుపు, కుంకుమ, మంగళహార తులతో గంగమ్మ తల్లికి నివాళులర్పించారు. చెరువు అలుగు పారడం శుభసూచకంగా భావించి, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు అక్కడికి చేరుకున్నారు.

# బిజినెస్

# భారత్‌లో తొలి టెస్లా షోరూం..

## జూలై నుంచి మోడల్ వై ఈవీల అమ్మకాలు..!




ఎలక్ట్రానిక్ కార్ల తయారీలో దిగ్గజంగా పేరొందిన టెస్లా కంపెనీ భారత్‌లో అడుగుపెట్టనుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించేందుకు టెస్లా యాజమాన్యం సిద్ధమవుతోంది. జూన్‌లో ముంబై కేంద్రంగా 'మోడల్ వై రేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీ' కార్లను అమ్మేందుకు సన్నాహకాలు చేస్తోంది. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని న్యూయార్క్‌లోని బ్లూమ్‌బర్గ వార్తా కథనం పేర్కొంది.ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో అమెరికా పర్యటన సమయంలోనే భారత్‌లో టెస్లా విస్తరణకు బీజం పడిందని సదరు మీడియా సంస్థ తెలిపింది. ఆటోమొబైల్ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు ఈసారి భారత్‌ను ఎంచుకుంది. యూరప్, చైనాలో అమ్మకాలు పడిపోవడంతో ఇండియాలో సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఉంది ఎలాన్ మస్క్ చెందిన ఈ సంస్థ.

అందులో భాగంగానే ముంబైలో తమ తొలి షోరూం ప్రారంభించడానికి టెస్లా ఏర్పాట్లు చకచకా చేస్తోంది. వచ్చే నెలలో అమ్మకాలకు సర్వం సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే చైనా, అమెరికాల నుంచి సూపర్ చార్జర్లు, కార్ యాక్సెసరీస్, ఇతర విడిభాగాలను పెద్ద సంఖ్యలో దిగుమతి చేసుకుందని బ్లూమ్‌బర్గ్ తమ కథనంలో వెల్లడించింది. అంతేకాదు మోడల్ వై రేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యూవీలను చైనాలోని షాంఘైలో ఉన్న తమ ఫ్యాక్టరీ నుంచి భారత్‌కు తీసుకువచ్చింది టెస్లా. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షలపైనే ఉండనుంది.

## కీలక రంగాలు కుదేలు.. గడిచిన 9 నెలల్లో ఇదే కనిష్ఠం

**ఏడాది క్రిందట 6.9 శాతంగా నమోదు చమురు, గ్యాస్, ఎరువులు, విద్యుదుత్పత్తి పేలవం**

**మేలో 0.7 శాతానికి వృద్ధిరేటు పరిమితం**




న్యూఢిల్లీ, జూన్ 20: దేశంలోని కీలక రంగాలు కుదేలయ్యాయి. గత నెలలో గడిచిన 9 నెలల్లోనే కనిష్ఠానికి వృద్ధిరేటు పడిపోయింది. ఈ ఏడాది మే నెలలో కేవలం 0.7 శాతంగానే ఉన్నట్టు శుక్రవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక గణాంకాల్లో తేలింది. గత ఏడాది ఆగస్టులో మైనస్ 1.5 శాతంగా ప్రధాన మౌలిక రంగాల వృద్ధిరేటు నమోదవగా, ఆ తర్వాత ఇప్పుడే అంత దారుణంగా కీలక పరిశ్రమల పనితీరు కనిపించింది. ఇక నిరుడు మే నెలలో 6.9 శాతంగా కీలక రంగాల ఉత్పత్తిలో వృద్ధిరేటు ఉండగా.. ఈ ఏడాది ఏప్రిల్‌లో 1 శాతంగా ఉన్నది. అంతకుముందు ఫిబ్రవరి, మార్చి నెలల్లో వరుసగా 3.4 శాతం, 4.5 శాతంగా గణాంకాలు నమోదయ్యాయి.ఇదీ సంగతి.. ఎనిమిది కీలక రంగాల్లో నాలుగింటి పరిస్థితి అధ్వానంగా ఉన్నది. ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పాదకత నిరాశపర్చింది. దీంతో సిమెంట్, ఉక్కు, బొగ్గు, రిఫైనరీ రంగాల్లో ఉత్పాదకత పెరిగినా ఓవరాల్‌గా కోర్ ఇండస్ట్రీ ఇండెక్స్ నిలబడలేకపోయింది. దేశీయ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ ఎనిమిది రంగాల వాటానే 40.27 శాతంగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో దేశ జీడీపీ నేలచూపులు చూస్తున్న ప్రస్తుత తరుణంలో కీలక రంగాల పనితీరు అంతంతమాత్రంగానే ఉంటుండటం.. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) ఆర్థిక వృద్ధిరేటుపైనా అనుమానాలను రేకెత్తిస్తున్నది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో (ఏప్రిల్-మే) కీలక రంగాల వృద్ధిరేటు 0.8 శాతంగా ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-మే నెలల్లో 6.9 శాతంగా నమోదైంది.ఐఐపీ డౌన్.. కీలక రంగాల ఉత్పాదక సూచీ గత నెలలో తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఐఐపీ గణాంకాలూ ఈసారి నిరాశాజనకంగానే ఉంటాయని దేశీయ ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. ఈ క్రమంలోనే మే నెలలో ఐఐపీ గణాంకాలు 1.5 శాతం నుంచి 2.5 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఐఐపీ 2.7 శాతంగా నమోదైంది. మార్చితో పోల్చితే 1.2 శాతం తగ్గింది. నాడు 3.9 శాతంగా ఉన్నది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు. బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



భౌగోళికంగా ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం (%స్త్రశీశ్రీస%), వెండి (%ంఱశ్రీ-జవతీ%) ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువలో ట్రేడ్ అవుతున్నాయి. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (జూన్ 21న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 00, 470కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 92, 090కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర ఈ రోజు దాదాపు రూ.600 వరకు తగ్గింది

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 00, 620కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 92, 240కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 00, 470కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 92, 090కి చేరింది. వెండి ధరలు కేజీకి రూ. 100 మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 1, 00, 470, రూ. 92, 090
విజయవాడలో రూ. 1, 00, 470, రూ. 92, 240
ఢిల్లీలో రూ. 1, 00, 620, రూ. 92, 660
ముంబైలో రూ. 1, 00, 470, రూ. 92, 090
వడోదరలో రూ. 1, 00, 520, రూ. 92, 140
కోల్‌కతాలో రూ. 1, 00, 470, రూ. 92, 090
చెన్నైలో రూ. 1, 00, 470, రూ. 92, 090
బెంగళూరులో రూ. 1, 00, 470, రూ. 92, 090
కేరళలో రూ. 1, 00, 470, రూ. 92, 090
పుణెలో రూ. 1, 00, 470, రూ. 92, 090


ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1, 19, 900
విజయవాడలో రూ. 1, 19, 900
ఢిల్లీలో రూ. 1, 09, 900
చెన్నైలో రూ. 1, 19, 900
కోల్‌కతాలో రూ. 1, 19, 900
కేరళలో రూ. 1, 19, 900
ముంబైలో రూ. 1, 09, 900
బెంగళూరులో రూ. 1, 09, 900
వడోదరలో రూ. 1, 09, 900
అహ్మదాబాద్‌లో రూ. 1, 09, 900

గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఫిష్ ఫింగర్స్ ఒక గిన్నెలో చేప ముక్కలు, నిమ్మరసం, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి పావుగంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి.



చేప ముక్కలు (చర్మం, ముళ్లు తీసి నిలువుగా, సన్నగా కోసినవి): ఒక కప్పు, గుడ్లు: రెండు, మైదా: పావు కప్పు, బ్రెడ్ క్రంబ్స్: అర కప్పు, చిన్నగా తురిమిన అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర, పచ్చిమిర్చి: అర టీస్పూన్ చొప్పున, ఆవాల పేస్ట్, రెడ్‌చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి: అర టీస్పూన్ చొప్పున, నిమ్మరసం: రెండు టీస్పూన్లు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

తయారీ విధానం..ఒక గిన్నెలో చేప ముక్కలు, నిమ్మరసం, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి పావుగంటపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. తర్వాత చేప ముక్కల్లో గుడ్లు, తురిమిన అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర, పచ్చిమిర్చి, ఆవాల పేస్ట్, రెడ్‌చిల్లీ ఫ్లేక్స్, మైదా వేసి బాగా కలిపి మరో అరగంటపాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడిచేయాలి. ఒక ప్లేటులో బ్రెడ్ క్రంబ్స్ వేసి దాంట్లో ఒక్కో చేప ముక్కనూ బాగా దొర్లించి, కాగిన నూనెలో దోరగా కాల్చుకుంటే ఫిష్ ఫింగర్స్ సిద్ధం. ఇంకెందుకు ఆలస్యం?

## వాము ఆకు ఇడ్లీ పచ్చడి



కావలసిన పదార్థాలు:
వాము ఆకులు: పది
పచ్చి మిరపకాయలు: మూడు
పుట్నాల పప్పు: కప్పు
చింతపండు: నిమ్మకాయంత
పోపుగింజలు: స్పూను
కొత్తిమీర: నాలుగు రెమ్మలు
నూనె: ఒక టేబుల్ స్పూను
ఉప్పు: తగినంత

తయారీ విధానం:
ముందుగా చింతపండు గుజ్జు తీసి పక్కన పెట్టుకోవాలి. తర్వాత వాము ఆకులు కడిగి మిక్సీ జార్‌లో వేయాలి. పుట్నాలు, పచ్చి మిరపకాయలు, ఉప్పుతోపాటు చింతపండు రసం కూడా జోడించి, కొద్దిగా నీళ్లు కలిపి మిక్సీ పట్టుకోవాలి. దీన్ని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. కొత్తిమీర సన్నగా తరిగి పచ్చడి మీద చల్లాలి. తర్వాత బాణట్లో నూనె పోసి పోపు గింజలువేసి, చిటపటలాడాక పచ్చట్లో వేస్తే%శా% ఇడ్లీల్లోకి నోరూరించే వామాకు పచ్చడి రెడీ!.

## సంక్రాంతికి చేసుకునే ఈ పిండి వంటకాలతో అన్ని లాభాలు ఉన్నాయా?



మకర సంక్రాంతి భారతీయులకు పంటకోతల పండుగ. అంతేకాదు ఇక్కడినుంచి చలి తగ్గి పగటికాలం పెరుగుతుంది. అందుకే ఈ పండుగలో సూర్యుడి ఆరాధన ప్రధానంగా ఉంటుంది. పంటకోతల పండుగ కాబట్టి, సంక్రాంతి అంటే నోరూరించే తీపి, కారపు వంటకాల మిశ్రమం. తెలంగాణలో ప్రధాన వంటకాలైన పొంగల్, నువ్వుల లడ్డూలు, సకినాలు నోటికి రుచితోపాటు శరీరానికి ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తాయి. సంక్రాంతి సందర్భంగా ఆరుబయట పతంగులు ఎగరవేయడం వల్ల శరీరానికి తగినంత సూర్యరశ్మి సోకుతుంది. విటమిన్ డి వంటబడుతుంది.

నువ్వుల లడ్డు

సంక్రాంతి వంటల్లో తప్పకుండా ఉండే మిఠాయి నువ్వుల లడ్డు. నువ్వులు, బెల్లం, పల్లీలు, యాలకుల పొడితో చేసే ఈ లడ్డూలు తియ్యదనంతోపాటు ఆరోగ్యాన్ని కూడా ప్రసాదిస్తాయి. నువ్వులు ఎన్నో విటమిన్లు, ప్రొటీన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటి ఆక్సిడెంట్స్‌కు నెలవులు. ఇవి రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్‌ను, రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. జీర్ణశక్తిని పెంచుతాయి. నువ్వులు శక్తి వనరులు కూడా! ఇక బెల్లం బరువు తగ్గడానికి, డయాబెటిస్, కొలెస్ట్రాల్ నిర్వహణకు దోహదపడుతుంది. ఊపిరితిత్తులకు మేలుచేస్తుంది. ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే పల్లీలతో కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. యాలకులు గుండె ఆరోగ్యానికి మేలుచేస్తాయి. పొంగల్.. దక్షిణ భారతదేశంలో ఇష్టంగా తినే ఆహార పదార్థం పొంగల్. బియ్యం, పెసరపప్పు, మిరియాలు, ఇంగువ, కరివేపాకు, జీలకర్ర, అల్లంతో దీన్ని తయారుచేస్తారు. పొంగల్‌లో వాడే పెసరపప్పులో ప్రొటీన్లు, ఫైబర్, ఫోలేట్, విటమిన్ కె, సి సమృద్ధిగా ఉంటాయి. పెసరపప్పు.. మధుమేహం, కొలెస్ట్రాల్ అదుపులో ఉంచుతుంది. కాలేయం ఆరోగ్యానికి అండగా నిలుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇంగువ జీర్ణ సమస్యలకు మంచి ఔషధం. కరివేపాకు జీర్ణకోశ రుగ్మతలు, మొలలు, ఒంటినొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అల్లం చలికాలంలో పీడించే జలుపు, దగ్గు, కీళ్లనొప్పులను నివారిస్తుంది. సకినాలు.. ఉత్తర తెలంగాణలో సంక్రాంతి పండుగ ప్రత్యేక పిండివంట సకినాలు. బియ్యంపిండి, వాము, నువ్వులు ప్రధాన సంబారాలు. ఈ పదార్థాల్లో ఫైబర్, ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. వాము కఫాన్ని తగ్గిస్తుంది. నువ్వులు ఎముకలు కొరికే చలిని కాచుకునేందుకు తగిన ఉష్ణాన్ని అందిస్తాయి.

# ఖుష్బూ ఫ్యామిలీ ఫిట్‌నెస్ గోల్స్..

## కుటుంబం అంతా ఒకేసారి భలే స్లిమ్ అయ్యారుగా..!




కోలీవుడ్లో సీనియర్ హీరోయిన్‌గా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ఖుష్బూ సుందర్ తెలుగు ప్రేక్షకులకు కూడా మంచి పరిచయం ఉన్న పేరు. సినిమా పాత్రలతో పాటు, 'జబర్దస్త్' వంటి టీవీ షోలో జడ్జిగా మెరిసిన ఆమె, తాజాగా సోషల్ మీడియాలో పూజా వేడుకల్లో పాల్గొన్న ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేసింది. అవి ప్రస్తుతం వైరల్‌గా మారాయి. వినాయక చవితి సందర్భంగా ఖుష్బూ తన భర్త సుందర్ సి, కుమార్తెలు అవంతిక మరియు ఆనందితతో కలిసి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు చూసిన నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. కారణం? ఖుష్బూ ఫ్యామిలీ మొత్తం ఒకేసారి బరువు తగ్గినట్లు కనిపిస్తున్నారు!ఇంతకముందు చాలా లావుగా కనిపించిన ఖుష్బూ కుమార్తెలు ఇప్పుడు స్లిమ్ అండ్ స్టైలిష్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. మేకోవర్‌తో పాటు వారి స్మార్ట్ నెస్ చూసి కొంతమంది నెటిజన్లు ష కొత్త హీరోయిన్‌లా ఉన్నారు" అని కామెంట్లు పెడుతున్నారు. ఫ్యామిలీ అంతా ఇలా ఒక్కసారిగా స్లిమ్ అవడం వెనక అసలు రహస్యమేంటి అని నెటిజన్లు ఆసక్తిగా ప్రశ్నిస్తున్నారు. "ఏ డైట్ ఫాలో అయ్యారో చెప్పండి ప్లీజ్", "ఇది అసలు ఎలా సాధ్యమైంది?" అంటూ కామెంట్లతో ఖుష్బూ పోస్ట్‌ను ముంచెత్తుతున్నారు. ఈ ఫోటోలు శుభాకాంక్షలతో పాటు వెయిట్ లాస్ గోల్ అని పిలవబడి ట్రెండింగ్‌లోకి వచ్చాయి. గతంలోనూ ఖుష్బూ కొన్నిసార్లు తన ఆరోగ్య పయనంపై సోషల్ మీడియాలో షేర్ చేసిన సంగతి తెలిసిందే.

కానీ ఈసారి ఫ్యామిలీ అంతా మారిపోయి కనిపించడం నెట్‌లో హాట్ టాపిక్ అయింది. ఇక నెటిజన్లంతా ఖుష్బూ ఫ్యామిలీ డెడికేషన్‌ను ప్రశంసిస్తూ, వారి "ఫిట్‌నెస్ జర్నీ" కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీనికోసం ఈ నలుగురు జిమ్, డైట్ తో బాగా కష్టపడ్డారని అర్ధమవుతుంది.. ఖుష్బూ ఓ పక్క టీవీ షోలు చేస్తూనే రాజకీయాల్లో బీజేపీ తరపున యాక్టివ్ గా ఉంది. ఆమె భర్త సుందర్ ఓ పక్క నటిస్తూనే వరుసగా డైరెక్టర్ గా సినిమాలు కూడా చేస్తూ అలరిస్తున్నాడు. ఇక కుష్బూ పెద్ద కూతురు అవంతిక సినిమాల్లోకి వస్తుందని ప్రచారం సాగుతుంది. చిన్న కూతురు ఆనందిత ప్రస్తుతం చదువుకుంటుంది.

# నాగార్జున బర్త్‌డే స్పెషల్..

## మ్యాష్‌అప్ వీడియో వదిలిన అన్నపూర్ణ స్టూడియోస్




టాలీవుడ్ కింగ్, గ్రీకువీరుడు నాగార్జున పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదకగా పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అయితే నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్(%ూాఅఖుజూబతీఖు ్బఎఅశీం%) స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను వదిలింది. నాగార్జున ఇప్పటివరకు చేసిన సినిమాలతో పాటు అతడి ఐకానిక్ సినిమాలలోని డైలాగ్‌లను ఈ వీడియోలో జత చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# పెళ్లి పీటలెక్కనున్న విశాల్..

# హీరోయిన్ సాయి ధన్సికతో నిశ్చితార్థం



కోలీవుడ్ అగ్ర నటుడు విశాల్, నటి సాయి ధన్సిక వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నేడు విశాల్ విశాల్ పుట్టినరోజు సందర్భంగా వీరి నిశ్చితార్థం చెన్నైలోని విశాల్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఈ జంట తమ ప్రేమ విషయాన్ని మే నెలలోనే వెల్లడించిన విషయం తెలిసిందే. నిజానికి ఈరోజు వీరి వివాహం జరగాల్సి ఉండగా.. నడిగర్ సంఘం భవన(తమిళ ఫిల్మ్ అసోసియేషన్) నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉన్నందున వివాహాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది.

హీరోయిన్ ధన్సిక విషయానికి వస్తే.. హీరోయిన్ పక్కన జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ అమ్మడు రజనీకాంత్ కబాలి సినిమాతో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ కూతురిగా నటించడంతో అందరి కళ్లు ఈ ముద్దుగుమ్మపై పడ్డాయి. అనంతరం తమిళంతో పాటు తెలుగులో ఫుల్ బిజీగా మారింది ఈ అమ్మడు.



# మెగాస్టార్ రీమేక్‌లని పక్కన పెట్టేసినట్టేనా..

## కొత్త కథలపైనే ఆసక్తి..!

90లలో మెగాస్టార్ సినిమాలంటే అభిమానులు పూనకం వచ్చినట్టు ఊగిపోయారు. తొలి రోజు తొలి ఆట చూసేందుకు థియేటర్స్ దగ్గర బారులు తీరేవారు. ఆయనకి ఉన్న అభిమానగణం అంతా ఇంతా కాదు. చిరంజీవి సినిమా వస్తుందంటే పండగ వాతావరణం ఉండేది. అయితే రాజకీయాల వలన మధ్యలో సినిమాలకి బ్రేక్ ఇచ్చిన చిరు ఇప్పుడు తిరిగి సినిమాలపైన దృష్టి పెట్టారు. ఖైదీ నెం 150 చిత్రంతో రీఎంట్రీ ఇచ్చిన చిరంజీవి ఇప్పుడు నాన్‌స్టాప్‌గా చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే రీఎంట్రీలో చిరంజీవి పలు రీమేక్‌లు చేశారు. అందులో కొన్ని తేడా కొట్టాయి. దీంతో రీమేక్ చిత్రాలపై మెగాస్టార్ సంచలన నిర్ణయం తీసుకున్నారనే టాక్ వినిపిస్తుంది.

మెగాస్టార్ చిరంజీవి రీమేక్ చేసిన 'గాడ్ ఫాదర్' భారీ అంచనాల మధ్య రిలీజ్ అయి తుస్సుమంది. మలయాళ చిత్రం 'లూసీఫర్' కి రీమేక్. సూపర్ గుడ్ ఫిల్మ్స్ భాగస్వామ్యంలో చిరంజీవి సొంత నిర్మాణ సంస్థ కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ ఈ చిత్రాన్ని నిర్మించింది. అయితే ఫలితాలు ఆశించిన విధంగా రాకపోవడంతో నష్టాలు తప్పలేదు. ఇక మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళా శంకర్ అనే రీమేక్ చిత్రం చేశారు. ఈ చిత్రం కూడా మలయాళ చిత్రం 'వేదాళం'కు రీమేక్ . ఈ మూవీతో మెహర్ మళ్లీ గాడిలో పడతాడని అనుకున్నారు. ఆయన హిట్ అందుకోపోగా, చిరంజీవికి పెద్ద డిజాస్టర్ అందించారు.

అలా రెండు రీమేక్ లు చిరంజీవికి పెద్ద షాక్ ఇవ్వడంతో ఇప్పుడు ఆయన రీమేక్ అంటే నో చెప్పేస్తున్నారట. ఇటీవల కొంత మంది దర్శకులు పరభాషా చిత్రాలని రీమేక్ చేద్దామని చిరంజీవిని అప్రోచ్ అయ్యారట. కానీ అందుకు చిరంజీవి ఒప్పుకోలేదట. ఈ లిస్ట్ లో వి. వి.వినాయక్ కూడా ఉన్నారని సమా చారం. వినాయక్ హిందీ సినిమా రీమేక్ చేద్దామని అంటే, తర్వాత చూద్దామని చెప్పా రట. అలాగే ఎంపురాన్ లూసీఫర్ 2 రీమేక్ చేద్దామని మరో డైరెక్టర్ కూడా వెళ్లగా, అతనికి కూడా సున్నితంగా చెప్పి పంపించినట్టు తెలుస్తుంది. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంతో బిజీగా ఉండగా, ఈ మూవీని వీలైనంత త్వరగా విడుదల చేయనున్నారు. మరోవైపు అనీల్ రావిపూడి సినిమాతో సంక్రాంతి పలకరించనున్నారు మెగాస్టార్.

విలేకరులు కావలెను.

నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నేటికేసరి
NETI KESARI TELUGU DAILY తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915

Office Address: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad - 20

NETI KESARI JATHIYA PATRIKA: Printer, Publisher and Owned by VAMSEE KESARI , Published from: H.No. 1-1-508/1/A, Gandhi Nagar, Mushirabad,Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: VAMSEE KESARI ,RNI NO: TSTEL/2009/34268 Call: 7093220262. kesarivamsee97@gmail.com